


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 51 | మంగళవారం 18 - 3 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 51 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 18 TUESDAY MARCH 2025 PAGES : 8 Rs :2-00

## అందులో ఒక శాతం నా భాగస్వామ్యం ఉన్నందుకు గర్విస్తున్నా: సీఎం చంద్రబాబు




అమరావతి: స్వర్ణాంధ్ర విజన్-2047 డాక్యుమెంట్ పై నేడు ఏపీ అసెంబ్లీలో స్వల్పకాలిక చర్చ చేపట్టారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, 10 సూత్రాలు నిర్దేశించుకుని స్వర్ణాంధ్ర విజన్ వైపు అడుగులేస్తున్నామని చెప్పారు. తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు సంస్కరణలతో దేశం అభివృద్ధి బాటలో ముందుకు పోతోందని... ఈ సంస్కరణల్లో ఒక శాతం నా భాగస్వామ్యం ఉన్నందుకు గర్విస్తున్నానని చంద్రబాబు తెలిపారు. 2047 నాటికి ప్రపంచవ్యాప్తంగా భారతీయులు నెంబర్ వన్ గా నిలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి అప్పటికి వందేళ్లు పూర్తవుతాయని పేర్కొన్నారు. పేదరికం లేని సమాజం, టెక్నాలజీ, పీ4 వంటి అంశాలను విజన్ డాక్యుమెంట్ లో పొందుపరిచామని తెలిపారు. రాష్ట్రం, జిల్లా, నియోజకవర్గం, మున్సిపాలిటీ, మండలాల వారీగా విజన్ ప్రణాళిక సిద్ధమైందని అన్నారు. సచివాలయం యూనిట్ గా తీసుకుని ప్రణాళిక అమలు చేసేలా కార్యాచరణ రూపొందిస్తున్నట్టు సీఎం చంద్రబాబు వెల్లడించారు.ప్రజల సామాజిక ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నాయో అంచనాలు రూపొందిస్తామని తెలిపారు. ప్రజలే ఆస్తిగా నియోజకవర్గాల ప్రోగ్రెసివ్ విజన్ రూపొందించామని చెప్పారు. ప్రతి కుటుంబానికి సామాజిక భద్రత కల్పించాల్సి ఉందని పేర్కొన్నారు. కుటుంబ జీవన ప్రమాణాలు పెరిగేలా ఆర్థిక స్వావలంబన దిశగా కృషి చేస్తున్నట్టు వివరించారు. చేపలు ఇవ్వడం కాదు... చేపలు పట్టేలా ప్రోత్సహించడమే తమ లక్ష్యం, తమ ప్రభుత్వ విధానమని చంద్రబాబు ఉద్ఘాటించారు. ప్రతి కుటుంబానికి నివాస స్థలం, ఇల్లు, మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యమని అన్నారు. సురక్షిత నీరు, గ్యాస్ కనెక్షన్ ఇలా అన్ని సౌకర్యాలు అందడమే లక్ష్యం అని వివరించారు. రానున్న రోజుల్లో సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజి విద్యుదుత్పత్తి రంగాలు గేమ్ చేంజర్ లా మారతాయని స్పష్టం చేశారు. సంపద సృష్టికి తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, పరిశ్రమలు తీసుకురావడమే బాధ్యతగా ఎమ్మెల్యేలు పనిచేయాలని చంద్రబాబు సూచించారు. గత ప్రభుత్వం తరహాలో పరిశ్రమలను తరిమేయొద్దని అన్నారు. గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని మళ్లీ ట్రాక్ లో పెట్టగలిగామని, ఇలాంటి సమయంలో దూరదృష్టితో ఆలోచించి ప్రణాళికలు రూపొందించుకోవాలని పేర్కొన్నారు. 1990లోనే సమైక్యాంధ్ర ప్రదేశ్ కోసం విజన్ 2020 తీసుకొచ్చామని, చెప్పిన దానికంటే ఎక్కువ ప్రయోజనమే ఉమ్మడి రాష్ట్రానికి కలిగిందని వెల్లడించారు. ప్రధాని మోదీ వికసిత భారత్-2047ని అమలు చేస్తున్నారని, మనం స్వర్ణాంధ్ర విజన్-2047ని అమలు చేస్తున్నామని చెప్పారు. ఎమ్మెల్యేలను భాగస్వాములుగా చేస్తూ నియోజకవర్గ విజన్ డాక్యుమెంట్లకు రూపకల్పన చేస్తున్నట్టు వివరించారు. 2047 నాటికి ఏపీ 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారడమే లక్ష్యమని, తలసరి ఆదాయం రూ.55 లక్షలు సాధించేలా విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేశామని అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 17.11 శాతం మేర వృద్ధి రేటు సాధించేలా లక్ష్యం నిర్దేశించుకున్నట్టు చంద్రబాబు వెల్లడించారు. రాయలసీమ రాళ్ల సీమగా మారిపోతుం దనుకున్నారని, కానీ రాయలసీమ రతనాల సీమగా మారడం ఖాయమని అన్నారు. ఆర్థిక వ్యవస్థలో అనంతపురం ఐదోస్థానానికి వచ్చిందని వివరించారు.

## విజయవాడ రైల్వే స్టేషన్‌కు షాక్




న్యూఢిల్లీ : ఏపీలో కీలకమైన విజయవాడ రైల్వే స్టేషన్ కు కేంద్రం షాకిచ్చింది. అమృత్ భారత్ పథకం కింద ఎంపిక చేసినా ఇప్పటివరకూ రూపాయి కూడా నిధులు కేటాయించలేదు. దీనిపై ఇవాళ స్థానిక టీడీపీ ఎంపీ కేశినేని చిన్ని కేంద్రాన్ని లోక్ సభలో నిలదీశారు. లోక్ సభలో రైల్వేపై డిమాండ్స్ ఫర్ గ్రాంట్స్ కింద ప్రసంగించిన ఎంపి కేశినేని శివనాథ్ .. పెండింగ్ లో వున్న పలు రైల్వే సమస్యల అంశాలను ప్రశ్నించారు.భారతదేశ రైల్వే ఆర్థిక వ్యవస్థకు ఆదాయం సమకూర్చటంలో విజయవాడ కీలక పాత్ర పోషిస్తుందని, విజయవాడ రైల్వే స్టేషన్ ప్రయాణీకులకి సదుపాయాలు కల్పించేందుకు అమలు చేస్తున్న అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ఎంపికైందని కేశినేని గుర్తుచేశారు. అత్యధిక ఆదాయం అందిస్తున్న విజయవాడ రైల్వేస్టేషన్ కి ఈ పథకం కింద గతమూడేళ్లుగా ఒక రూపాయి కూడా నిధులు విడుదల చేయలేదని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ ఆరోపించారు.విజయవాడలో పెండింగ్ లో వున్న రైల్వే సమస్యలను చిన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టి తీసుకువచ్చారు. అలాగే ఈ రైల్వే బడ్జెట్ దేశ రైల్వే భవిష్యత్తుకు అనుకూలంగా మార్చాలనే కేంద్ర ప్రభుత్వ నిబద్ధత ప్రతిబింబి స్తుందన్నారు. విజయవాడలో సమీపంలోని పరిటాలలో మల్టీ-మోడల్ కమర్షియల్ కార్గో టెర్మినల్ ఏర్పాటు చేయడాన్ని ఎంపీ కేశినేని శివనాథ్ స్వాగతించారు. ఇక ఆంధ్రప్రదేశ్ లో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సౌత్ కోస్ట్ రైల్వే జోన్, అమరావతి రైల్వే లైన్‌ను ఆమోదించినందుకు ఎంపీ కేశినేని శివనాథ్ కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు .దేశంలోనే అత్యంత రద్దీగా వుంటే రైల్వే స్టేషన్ల లో విజయవాడ స్టేషన్ ఒకటని, ఏటా 16.84 మిలియన్ల మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేస్తుందని కేశినేని తెలిపారు. అమరావతి రాజధానిలో విజయవాడ రైల్వే స్టేషన్ ఒక భాగమని, అమరావతి రాజధాని ప్రాంతంలో అత్యధిక ఆదాయాన్ని ఆర్జించే డివిజన్లలో ఒకటైన విజయవాడ జంక్షన్ వరుసగా రెండు సంవత్సరాలుగా రూ.5,000 కోట్ల ఆదాయాన్ని అధిగమించిందని, అత్యధిక సరుకు రవాణా ద్వారా రూ.4,000 కోట్లు ఆదాయం రాబట్టింది. అయినా గత మూడేళ్లుగా అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద స్టేషన్ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయలేదని తెలిపారు.

## ఉపాధి హామీ పథకం పేరుతో 250 కోట్ల స్కాం



అమరావతి: వైసీపీ హయాంలో ఉపాధి హామీ పథకంలో భారీగా అవినీతి జరిగిందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అసెంబ్లీ వేదికగా ఆరోపించారు. ఉపాధి హామీ నిధుల దుర్వినియోగంపై అసెంబ్లీలో జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మొత్తం రూ.250 కోట్ల అవినీతి జరిగినట్లు అధికారులు ఇచ్చిన నివేదికల ద్వారా వెల్లడైందని స్పష్టం చేశారు. అయితే ప్రస్తుతానికి ఎలాంటి ఆధారాలు లభించలేదని.. 75 లక్షల పైచిలుకు నిధులు రికవరీ చేశామన్నారు. శాసనసభ సమావేశాలు ప్రారంభం అయిన తర్వాత ఉపాధి హామీ పథకం అవినీతిపై పలువురు సభ్యులు ప్రశ్నలు లేవనెత్తారు. ఈ క్రమంలోనే స్కీంలో అవినీతి ఇష్యూ ? ఎలాం టి చర్యలు తీసుకున్నారు? అంటూ లేవనెత్తారు. దీంతో పంచాయితీ రాజ్ శాఖమంత్రి పవన్ ఈ వ్యవహారంపై సుదీర్ఘంగా వివరణ ఇచ్చారు. ప్రభుత్వం ఇప్పటివరకు 564 మండలాల్లో ఉపాధి హామీ పనులపై సోషల్ ఆడిట్ నిర్వహించిందని తెలిపారు. ఈ పరిశీలనలో అనేక అవకతవకలు బయటపడ్డాయని వెల్లడించారు.ఉపాధి హామీ పథకం కింద ఖర్చు చేసిన నిధులపై అనుమానాస్పద లావాదేవీలు జరిగినట్లు గుర్తించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పథకం ద్వారా వచ్చిన నిధులు లబ్ధిదారులకు చేరకుండా కొందరు మధ్యవర్తుల చేతుల్లోకి వెళ్లాయని డిప్యూటీ సీఎం ఆరోపించారు. ఇక ఇప్పటికే మొదలైన ఆడిట్ ప్రక్రియను మరింత వేగవంతం చేసి ఈ నెలాఖరు లోగా మిగిలిన మండలాల్లో కూడా పూర్తి చేస్తామని వివరించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఉపాధి హామీ పనులను సమీక్షించి, అవినీతికి కారణమైన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.కర్నూలు జిల్లాలో ఉపాధి హామీ పథకం దుర్వినియోగం జరిగినట్టు ఫిర్యాదు అందిందన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు కీలక పాత్ర పోషించినట్టు తేలడంతో విధుల నుంచి సస్పెండ్ చేశామన్నారు. 25 మండలాలకు గాను 16 మండలాల్లో అక్రమాలు జరిగాయని చెప్పారు. భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటామని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. అంతే కాకుండా ఉపాధి హామీ కూలీలకు వేతనాల పెంపు అంశం కేంద్రం పరిధిలో ఉంటుందని గుర్తుచేశారు.ఇప్పటికీ పలు స్థాయిలో ఉన్న దాదాపు 520 మందిని గుర్తించామని.. వారిలో 31 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు, కొంతమంది సీని యర్ ఉద్యోగులు ఉన్నట్లు తేలిందన్నారు. మిగతా వారిపై విచారణ జరుగుతోం దన్నా రు. సోషల్ ఆడిట్, విజిలెన్స్, క్వాలిటీ కంట్రోల్ స్థాయిలో సరైన అధికారులను నియమి ంచామన్నారు పవన్.అంతకు ముందు ఎమ్మెల్యే లోకం మాధవి మాట్లాడుతూ.. ఏపీవోలు, టెక్నికల్ అసిస్టెంట్స్, ఫీల్డ్ అసిస్టెంట్లు ఈ ముగ్గురు ఒక గ్రూపుగా ఏర్పడి కోట్లాది రూపాయలు అవినీతికి పాల్పడినట్టు సభ దృష్టికి తెచ్చారు. అలాగే జాబ్ కార్డు అవకతవకలు, సోషల్ ఆడిట్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. తమ నియోజకవర్గంలో కూడా కోట్లాది రూపాయల అవినీతి జరిగిందని ఎమ్మెల్యే కొలి కపూడి శ్రీనివాస్ తెలిపారు. దీనిపై శాఖపరమైన విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

## ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు కచ్చితంగా చెల్లిస్తాం

### విద్యారంగంపై చర్చ కావాలని అడిగి.. వైసీపీనే పాల్గొనలేదు

### వాస్తవాలు వినే పరిస్థితిలో వైసీపీ లేదు

### ఫీజురీయింబర్స్ మెంట్ బకాయిలపై వైసీపీ ఆరోపణలకు మంత్రి లోకేష్ కౌంటర్



**అమరావతి:** ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలపై వాస్తవాలను వినే పరిస్థితిలో వైసీపీ లేదని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ధ్వజమెత్తారు. ఫీజు రీయింబర్స్ మెంట్ ద్వారా పేద విద్యార్థులకు ఆర్థికసాయంపై మండలిలో వైసీపీ సభ్యుల ప్రశ్నలకు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి సమాధానం ఇచ్చారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల విషయంలో వైసీపీ అవాస్తవాలు ప్రచారం చేస్తుండటంతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కలుగచేసుకుని వైసీపీ సభ్యుల ఆరోపణలు తిప్పికొట్టారు. మంత్రి మాట్లాడుతూ.. విద్యారంగంపై శాసనమండలిలో చర్చ జరిగితే వైసీపీ సభ్యులు ఎందుకు బయటకు వెళ్లారు? ఈ విషయాలన్నీ ఆ రోజు చెప్పాం. మీరెందుకు బాయ్ కాట్ చేశారు? ఆ రోజు జరిగిన చర్చలో ఫీజు రీయింబర్స్ మెంట్ పై చాలా స్పష్టంగా చెప్పాం. వినకుండా, చదవకుండా మళ్లీ ఇప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. నోట్ పంపిస్తాను, ఒకసారి చదవాలి. మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి వాస్తవాలు చెబుతుంటే దానిని కూడా ఓర్చుకోలేక పోతున్నారు. వైసీపీ హయాంలో రూ.4,200 కోట్లు బకాయిలు పెట్టారు. అవునో, కాదో చెప్పాలి. వివరాలు పంపిస్తాం. స్కూల్ ఫీజు రీయింబర్స్ మెంట్, పీజీ ఫీజు రీయింబర్స్ మెంట్ వివరాలన్నీ అందులో ఉన్నాయి. 2019లో ఆనాటి ప్రభుత్వం పెట్టిన బకాయిలను 16 నెలల తర్వాత వైసీపీ ప్రభుత్వం చెల్లించింది. కూటమి ప్రభుత్వం వచ్చి 10 నెలలే అయింది. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు కచ్చితంగా చెల్లిస్తాం. హౌస్ సాక్షిగా హామీ ఇచ్చాను. చర్చలో వైసీపీ సభ్యులు లేకపోతే నేనేం చేయగలను. బీఏసీలో విద్యారంగంపై చర్చ కావాలని అడిగితే ఒప్పుకున్నాం. కానీ ఆ చర్చకు వైసీపీనే లేదు. వాస్తవాలు వినడానికి సిద్ధంగా లేరు. ప్రభుత్వం ఇచ్చిన వివరాలు పూర్తిగా చదవాలన్నారు. విద్యార్థుల జీవితాలతో వైసీపీ ప్రభుత్వం చెలగాటమాడిందని మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి ధ్వజమెత్తారు. వసతి దీవెన ఏనాడు సక్రమంగా చెల్లించలేదని మండిపడ్డారు.

## తెలంగాణ ప్రజా ప్రతినిధులకు టీటీడీ శుభవార్త



అమరావతి:తెలంగాణ ప్రజాప్రతినిధులకు టీటీడీ శుభవార్త చెప్పింది. ఇకపై తెలంగాణ ప్రజాప్రతి నిధుల సిఫార్సు లేఖలకు కూడా శ్రీవారి దర్శనం కల్పించాలని టీటీడీ నిర్ణయించింది. మార్చి 24వ తేదీ నుంచి తెలంగాణ సిఫార్సు లేఖలకు శ్రీవారి దర్శనం కేటాయింపు ఉంటాయని టీటీడీ వెల్లడించింది. కాగా, గత ప్రభుత్వ హయాంలో తెలంగాణ ప్రజాప్రతిని ధులను అప్పటి టీటీడీ పాలకులు, అధికారులు పట్టించుకోలేదన్న ఆరోపణలు ఉన్నాయి. తాజాగా సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు ప్రత్యేక చొరవతో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలు స్వీకరించే విధానం అమలు కానుంది.సోమ, మంగళవా రాల్లో తెలంగాణ సిఫార్సు లేఖపై వీఐపీ బ్రేక్ దర్శనం కేటాయింపు ఉంటుంది. అలాగే బుధ, గురువారాల్లో రూ. 300 ప్రత్యేక ప్రవేశ దర్శనానికి అవకాశం ఉంటుంది. ఒక ప్రజాప్రతినిధి తాలూకు ఒక సిఫార్సు లేఖపై ఆరుగురికి మించకుండా దర్శన అవకాశం కేటాయించనుంది. ఏపీ ప్రజా ప్రతినిధులకు ఇకపై సోమవారం దర్శనానికి సిఫార్సు లేఖలు స్వీకరించబడవు. దానికి బదులుగా ఆదివారం దర్శనం కోసం శనివారం నాడు టీటీడీ లేఖలు స్వీకరించనుంది. సుదీర్ఘంగా చర్చించి, అన్ని అంశాలను పరిగణలోకి తీసుకున్న అనంతరం ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు టీటీడీ వెల్లడించింది. ఈ మార్పులను దృష్టిలో ఉంచుకొని సిబ్బందికి సహకరించాలని భక్తులను టీటీడీ కోరింది.

## వైవీ సుబ్బారెడ్డి తల్లి మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన జగన్



అమరావతి: వైసీపీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి తల్లి యర్రం పిచ్చమ్మ (85) ఈ వేకువజామున కన్ను మూసిన సంగతి తెలిసిందే. అనారోగ్యంతో బాధప డుతున్న ఆమె ఒంగోలులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.వైవీ సుబ్బారెడ్డికి మాతృవియోగం కలగడం పట్ల వైసీపీ అధినేత జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వైవీ సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. పిచ్చమ్మ ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు. కాగా, వైవీ సుబ్బారెడ్డి తల్లి అంత్యక్రియలు రేపు బాపట్ల జిల్లా మేదరమెట్లలో ఉదయం 10.30 గంటలకు జరగనున్నాయి. పిచ్చమ్మ అంత్యక్రియలకు జగన్ కూడా హాజరవుతారని తెలుస్తోంది.

# ఈవీఎంల స్థానంలో బ్యాలెట్ ప్రవేశ పెట్టాలి: అఖిలేష్ యాదవ్ డిమాండ్

రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి17: రాబోయే ఎన్నికలలో భారతదేశంలో ఈవీఎంల స్థానంలో బ్యాలెట్ ప్రవేశపెట్టాలని సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు గొర్ల శ్రీనివాసరావు కోరారు. సోమవారం బాపట్ల జిల్లా కలెక్టరేట్ లో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు గొర్ల శ్రీనివాసరావు సహచర పార్టీ నాయకులతో కలిసి రాబోయే ఎన్నికలలో భారతదేశంలో ఈవీఎంల స్థానంలో బ్యాలెట్ ప్రవేశపెట్టాలని గ్రీవెన్స్ లో అర్జీ దాఖలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో జరిగిన విలేకరులసమావేశం లో గొర్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుత లోక్ సభ సభ్యుల సంఖ్యకు సంబంధించి భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్ పార్టీ తరువాత మూడవ అతిపెద్ద పార్టీ అయినటువంటి సమాజవాది పార్టీ జాతీయ అధ్యక్షుడు ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఇటీవల లోక్ సభలో మాట్లాడుతూ తమ పార్టీ ఉత్తర్ ప్రదేశ్




లోని 80 కి 80 లోక్ సభ స్థానాలు గెలిచి నప్పటికీ ఈవీఎంల కంటే తాను బ్యాలెట్ సిస్టం మాత్రమే ఉండాలని కోరుకుంటానని లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఇతర ఇండియా అలయన్స్ కూటమి సభ్యుల హర్ష ద్వాన ల మధ్య ప్రకటించడం జరిగిందన్నారు. నాడు బిజెపి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈవీఎంలు వ్యతిరేకించిన విషయాన్ని గుర్తు చేస్తూ రాజ్యసభ ప్రోత్సహిత సభ్యుడు జీవీఎల్ నరసింహారావు ఈవీఎంల సామర్థ్యానికి సంబంధించి పుస్తకం కూడా రాసిన విషయాన్ని ఉదహరించారు. అభివృద్ధి చెందిన అమెరికా ఇంగ్లాండ్ ఫ్రాన్స్ జర్మనీ తదితర దేశాలు ఈవీఎంలు ఎందుకు వాడటం లేదని ప్రశ్నించారు ఎలాన్ మస్క్ టెస్లా కంపెనీ సీఈఓ ఈవీఎంల వాడకము హై రిస్క్ తో కూడుకున్నది అని పోస్ట్ చేశారు. ఇన్ని అనుమానాలు మరియు హ్యాకింగ్ సంబంధించి ఆరోపణలు మొదలైనవి ఉన్న దృష్ట్యా రాబోయే ఎన్నికలలో ఈవీఎంలు రద్దుచేసి బ్యాలెట్ తో ఎన్నికలు జరిపించాలని సమాజవాది పార్టీ డిమాండ్ చేస్తున్నట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమాజవాది పార్టీ నాయకులు మోర్ల చిన్న వెంకటేశ్వరరావు కాండ్రు శరత్ కుమార్ జయ రావు జిల్లా పేగుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




# సర్వేలను పూర్తిస్థాయిలో పారదర్శకంగా, అంకితభావంతో పూర్తిచేసేలా సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇవ్వాలి



రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి17: గ్రామ సచివాలయాల ద్వారా నిర్వహించే సర్వేలను వేగవంతం చేయాలని ఎంపీడీఓ లను జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నుండి అన్ని మండల ఎంపీడీఓ లతో వీక్షణ సమావేశం నిర్వహించారు. గ్రామ సచివాలయాల ద్వారా నిర్వహించే పలు సర్వేలపై ఎంపీడీఓ లను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. సర్వేలను పూర్తిస్థాయిలో పారదర్శకంగా, అంకితభావంతో పూర్తిచేసే విధంగా సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని ఆయన అన్నారు. సర్వేలను వంద శాతం త్వరితగతిన పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. అంగన్ వాడి సిబ్బంది, ఏఎన్ఎం ల సమన్వయంతో ఆరు సంవత్సరంలోపు ఉన్న పిల్లలకు ఆధార్ నమోదు చేయించాలని అన్నారు. సచివాలయ సిబ్బంది సెక్రటరీలతో సమన్వయంతో పని చేసే విధంగా చూడాలన్నారు. జనన ధ్రువీకరణ పత్రాలు అందుబాటులో ఉన్నా కూడా ఆధార్ చేయించకపోవడం గల కారణాలపై ఆయన ఆరా తీశారు. వెనువెంటనే ఆధార్ నమోదుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ లను ఆయన ఆదేశించారు. పాఠశాలల తనిఖీల సర్వేలో ఎక్కువ మండలాలు తనిఖీ చేయుటలో వెనుకబడి ఉన్నాయని, ఆ సర్వేను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీలో ఐ వి ఆర్ ఎస్ ద్వారా వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంపై ఎంపిడిఓ లకు జిల్లా కలెక్టర్ సూచనలు చేశారు. పింఛన్ పంపిణీలో ఐవీఆర్ఎస్ ద్వారా ఒక వెయ్యి 125 మంది లబ్ధిదారుల నుండి ప్రతికూలంగా ప్రజాభిప్రాయం వచ్చిందని ఆయన అన్నారు. ఈ ఫిర్యాదులను మండలాల వారీగా విభజించడం జరిగిందని అన్నారు. ఈ ఫిర్యాదులపై పర్యవేక్షణకు మండలాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించడమైనదని ఆయన తెలిపారు. అధికారులు ఇచ్చే నివేదికలను ఎంపీడీఓ లు ఈనెల 20వ తేదీలోపు అందజేయాలని అన్నారు. వాటి ఆధారంగా సిబ్బందికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. పింఛన్ పంపిణీలో సిబ్బంది అవినీతికి పాల్పడ్డారని తెలిసిన ఎడల వారిపై నిబంధన మేరకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. మండలాలలో సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ ద్వారా హాజరు వేయడం లేదని జిల్లా కలెక్టర్ తెలిపారు. సిబ్బంది అందరూ బయోమెట్రిక్ ద్వారా హాజరు నమోదు చేయాలని ఆయన అన్నారు. హాజరు నమోదులో జిల్లా వెనుకబడి ఉందని ఆయన తెలిపారు. ఏప్రిల్ మాసము నుండి జీతభత్యాలు బయోమెట్రిక్ హాజరు ఆధారంగా చెల్లించబడతాయని ఆయన తెలిపారు. సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా ఉదయం మరియు సాయంత్రం రెండు పూటలా బయోమెట్రిక్ ద్వారా హాజరు నమోదు చేయాలని ఆయన అన్నారు. జిల్లాలో ఉన్నటువంటి విభిన్న ప్రతిభావంతులకు కావలసిన ఉపకరణాల పై సర్వే చేయాలని ఎంపీడీవో లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సచివాలయ సిబ్బందిని ఇంటింటికి పంపి సర్వే చేయాలని తెలిపారు. ఈ సర్వే ను సోమవారం మొదలుపెట్టి శుక్రవారం నాటికి పూర్తి చేసి నివేదిక అందజేయాలని తెలిపారు. ఆ నివేదికల ప్రకారంగా వారికి కావలసిన ఉపకరణాలు అందజేసి వారి ముఖంలో చిరునవ్వును చూడాలని ఆయన అన్నారు. గ్రామ సచివాలయము మరియు వార్డు సచివాలయం సిబ్బంది చేసే సర్వేలు రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టిలో ఉన్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. సర్వే నివేదికలను రాష్ట్ర ముఖ్య మంత్రి పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. సిబ్బంది సర్వేలను పూర్తిస్థాయిలో చేయుటకు ఎంపిడిఓలు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి పద్మ, బాపట్ల డి.ఎల్.డి.ఓ విజయలక్ష్మి, చీరాల డి ఎల్ డి ఓ పద్మావతి, వీక్షణ సమావేశం ద్వారా అన్ని మండలాల ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుదారులు పట్ల సహృదయ భావనతో వ్యవహరించాలి: జిల్లా ఎస్పీ తుషార్ డూడి

## నిర్దేశించిన గడువులోపు సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించాలి

## వివిధ సమస్యలతో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"కు 54 మంది అర్జీ దారులు






రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి17: ఫిర్యాదుదారులు పట్ల సహృదయ భావంతో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులకు తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం నిర్వహించారు. బాపట్ల జిల్లా అమర్తలూరు మండలం మరియు గ్రామానికి చెందిన 60 సంవత్సరాల వయస్సు కలిగిన మాజేటి శంకర్ కుమార్ అను వ్యక్తి కాలికి గాయమై నడవడానికి ఇబ్బంది పడుతు తన సమస్యను చెప్పుకోవడానికి జిల్లా ఎస్పీ నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమానికి వచ్చినాడు. సిబ్బంది ద్వారా విషయం తెలుసుకున్న ఎస్పీ స్వయంగా అతడి వద్దకే వెళ్ళి అతడి సమస్యను అడిగి తెలుసుకొని సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలు ఎంతో భాదతో వారి సమస్యల పరిస్కారం కోసం పోలీస్ కార్యాలయాలకు వస్తుంటారని, వారితో మర్యాద పూర్వకంగా వ్యవహరించి సహృదయ భావంతో మాట్లాడి వారి సమస్యలను విని వాటిని పరిష్కారం చేస్తామనే భరోసా వారికి కల్పించాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. అర్జీలను చట్టపరిధిలో విచారణ జరిపి నిర్ణిత గడువులోపు సమస్యలను పరిష్కరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కుటుంబ కలహాలు, ఆర్థిక లావాదేవీలు, భూ వివాదాలు, ఇతర సమస్యలతో 54 మంది అర్జీ దారులు తమ సమస్యలు స్వయంగా విన్నవించుకున్నారని, వాటిని సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు పంపడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, పిజిఆర్ఎస్ సెల్ ఎస్ఐ శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



# అర్జీదారులకు సమస్య పరిష్కారంతో పాటు భోజన సౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి



రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి17: రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా పేద ప్రజల సమస్యలు తీర్చడమే కాకుండా వారి ఆకలను తీర్చే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి చేపట్టారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమ%శీ%లో సమస్యలు విన్నవించుకోవడానికి వచ్చే అర్జీదారులకు జిల్లా కలెక్టర్ భోజన సౌకర్యాలను కల్పించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి దాదాపు రెండు మూడు వందల మంది ప్రతి సోమవారం వస్తూ ఉంటారు. ప్రజా సమస్యలపై సుదూర ప్రాంతాల నుండి వచ్చే ప్రజల సమస్యలను చూచి చలించిన జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ కొచ్చే అర్జీదారులకు భోజన సౌకర్యాలు కల్పించాలనే ఆలోచనకు రూపకల్పన చేశారు. అందులో భాగంగా ఈరోజు జిల్లా కలెక్టరేట్లో దాదాపు 200 మందికి అర్జీదారులకు భోజన సౌకర్యాలను అక్షయ పాత్ర ద్వారా భోజనం తయారు చేయించి అందించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఏలూరి జాబ్ ఫెయిర్‌కు విశేష స్పందన

## పెద్ద ఎత్తున తరలివచ్చిన నిరుద్యోగ యువత





రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి17: ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సారథ్యంలో గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ హెచ్ఆర్ కో సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ ఫెయిర్ కు విశేష స్పందన లభించింది. ఈ జాబ్ ఫెయిర్ కు 220 మంది యువతీ యువకులు హాజరు కాగా 55 మంది సెలక్ట్ అయ్యారు. తొలుత ఎన్టీఆర్ చిత్రపటానికి మార్టూరు మండల అధ్యక్షుడు తాటి నాగేశ్వరరావు పూలమాల వేసి ఇంటర్వ్యూలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క యువతీ యువకులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు విశేష కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. సొంత ఖర్చులతో ఒక ఫౌండేషన్ ఏర్పాటు చేసి,దానికి అనుసంధానంగా మరో కంపెనీ ప్రతినిధులతో ఒప్పందం కుదుర్చుకుని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పనే లక్ష్యంగా పని చేస్తున్నారని పేర్కొన్నారు. ఏపీ లో యువతకు రానున్న మంచి భవిష్యత్తు ఉందన్నారు. రాష్ట్ర భవిష్యత్తు యువత చేతిలో ఉందని, యువతకు ఉద్యోగ ఉపాధి కల్పినే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అభ్యర్థులకు చదువుతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. ఉపాధి ఎక్కువగా ఉండే కోర్సులను నేర్చుకోవటంతో పాటు ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు. క్రమశిక్షణ పట్టుదల కఠోర శ్రమతో అనుకున్న లక్ష్యాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఆర్ కో కార్తీక్, బెజ్జం అఖిల్, మండల అధ్యక్షుడు తాటి నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, ఆడుసుమల్లి శ్రీను, సీతారామయ్య, శ్రీను లు పాల్గొన్నారు.

# అర్జీదారులు సంతృప్తి చెందారలేదని విషయాలను తెలుసుకొని ప్రభుత్వానికి ఫీడ్ బాక్ ఇవ్వాలి



రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి17: జిల్లాలో మిర్చి పంటను మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయడానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులు పండించిన మిర్చి పంటను కొనుగోలు చేయాలని రైతులు అర్జీ ఇచ్చారన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని కలెక్టర్ తెలియజేశారు. జిల్లాలో ప్రజల నుండి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించ డానికి తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రజా సమస్యలపై ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను గడువులోగా పరిశీలించడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పరిష్కరించిన అర్జీలను అప్లోడ్ చేయాలని ఆయన అన్నారు. గ్రామ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పరిష్క రించిన అర్జీలను అర్జీదారులు సంతృప్తి చెందారలేదని విషయాలను తెలుసుకొని వాటిని ప్రభుత్వానికి ఫీడ్ బాక్ రూపంలో ఇవ్వాలని ఆయన అన్నారు. ప్రభుత్వం వద్ద ఉన్న మిస్సింగ్ ఎంప్లాయ్ డేటాలో



ఉద్యోగుల వారి కుటుంబాల వివరాలను వెంటనే అప్లోడ్ చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలులో వచ్చిన అర్జీలు అన్నిటిని కూడా పంచాయతీ కార్యదర్శి లాగిన్ లో చెక్ చేసుకోవాలని ఆయన చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పదవి విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులు తమ సమస్యలు తమకు ప్రభుత్వం నుండి రావలసిన బకాయిలను ఇప్పించ వలసిందిగా కోరుచు అర్జీ ఇచ్చారన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ప్రభుత్వానికి రిటైర్ ఉద్యోగుల సమస్యలపై నివేదికను ఇస్తామని ఆయన చెప్పారు. జిల్లాలో జర్నలిస్ట్ యూనియన్ పాత్రికేయులకు ఇంటి స్థలాలు కేటాయించా లని జిల్లా కలెక్టర్ కు అర్జీ ఇచ్చారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ రెవెన్యూ అధికారులకుభూములు పరిశీలించ వలసిందిగా ఆదేశాలు ఇచ్చామన్నారు. ఈ సందర్భంగా 8మంది విభిన్న ప్రతి భావంతులకు 35 వేల రూపాయల విలువైన ల్యాప్ టాప్ లను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళా అధికారులకు జిల్లా కలెక్టర్ బహుమతుల నుపంపిణీ చేశారు. నాటు సారా నిర్మూలన కార్యక్రమంలో భాగంగా నాటు సారా సేవించడం ఆరోగ్యాని కి హానికరం నాటు సారా రహిత ఆంధ్ర ప్రదేశ్ అని వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్ ,బాపట్ల రెవిన్యూ డివిజనల్



అధికారి పి.గ్లోరియా, జిల్లా ఎక్సైజ్ శాఖ సూపరిండెంట్ దేవదత్తు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి రామకృష్ణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ పద్మజ, జిల్లా మహిళాశిశు సంక్షేమ శాఖ అధికారి రాధా మాధవి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా,గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై. వెంకటేశ్వరరావు, జిల్లా పౌర సరఫరాల అధికారి విలియమ్స్, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, జిల్లా రవాణాశాఖ అధికారి పరంధామ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వర్మకు శాశ్వతంగా చెక్ పెట్టబోతున్న పవన్ ? ఆయనకు కీలక బాధ్యతలు..!



అమరావతి : ఏపీ రాజకీయాల్లో ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశమవుతున్న నియోజకవర్గం పిఠాపురం. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గత ఎన్నికల్లో పోటీ చేసి తొలిసారి గెలిచిన నియోజక వర్గం కావడంతో దీనికి ప్రాధాన్యత పెరిగింది. అదే సమయంలో ఆయన విజయానికి దోహదం చేసిన టీడీపీ నేత ఎస్వీఎస్ఎన్ వర్మకు ఇచ్చిన ఎమ్మెల్సీ హామీని నిలబెట్టుకోకపోవడంతో పాటు తిరిగి ఎదురుదాడి చేస్తున్నారన్న విమర్శల్ని జనసేన మోయాల్సి వస్తోంది. దీంతో ఈ సమస్యకు శాశ్వతంగా చెక్ పెట్టేందుకు పవన్ సిద్ధమవుతు న్నట్లు తెలుస్తోంది.పిఠాపురంలో పవన్ కళ్యాణ్ విజయానికి దోహదం చేసిన వర్మను ఉద్దేశించి తాజాగా పార్టీ ఆవిర్భావ సభలో ఆయన సోదరుడు నాగబాబు చేసిన వ్యాఖ్యలు తీవ్ర విమర్శలకు కారణమయ్యాయి. పవన్ విజయానికి పిఠాపురం ప్రజలే కారణమని వారు కాకుండా ఇంకెవరైనా తాము కారణం అనుకుంటే వారి ఖర్మ అంటూ వర్మపై పరోక్షంగా నాగబాబు వేసిన సెటైర్లు విమర్శలకు కారణమయ్యాయి. దీనిపై వర్మ కూడా రగిలిపోతున్నట్లు తెలుస్తోంది.అదే సమయంలో పిఠాపురంలో జరిగిన జనసేన ఆవిర్భావ సభలో నాగబాబు చేసిన కామెంట్స్ యధాలాపంగా చేసినవి కాదని, వాటి వెనుక మర్మం ఉన్నట్లు తెలుస్తోంది. నాగబాబు ఈ కామెంట్స్ ను ఇకపైనా కొనసాగింపుతో పాటు వాటి డోస్ కూడా పెంచబోతున్నట్లు సమాచారం. వర్మకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చేది తాము కాదని టీడీపీయేనంటూ ఇప్పటికే జనసేన నుంచి మంత్రి నాదెండ్ల మనోహర్ క్లారిటీ ఇచ్చేశారు. అదే సమయంలో వర్మ తమను జనంలో బ్యాడ్ చేస్తున్నారని భావిస్తున్న జనసేన ఇప్పుడు ఆయన్ను నేరుగా టార్గెట్ చేయబోతున్నట్లు తెలుస్తోంది.ఇందులో భాగంగానే నాగబాబు వర్మపై పిఠాపురం సభలో విమర్శలు ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఇలా విమర్శల దాడి కొనసాగించడం ద్వారా వర్మ వ్యవహారానికీ తమకూ సంబంధం లేదని జనసేన చెప్పేయబోతున్నట్లు సమాచారం. అయితే పిఠాపురంతో సంబంధం లేని నాగబాబు వర్మపై విమర్శలు చేస్తే అసలుకే మోసం వస్తుంది కాబట్టి ఆయనకు స్థానిక ఇన్ ఛార్జ్ గా బాధ్యతలు ఇస్తారని తెలుస్తోంది. ఇప్పటికే పిఠాపురంలో పవన్ గెలుపు తర్వాత వరుసగా నాగబాబు అక్కడ పర్యటనలు చేస్తూనే ఉన్నారు. తాజాగా పారిశుద్ధ్య కార్మికులను సన్మానించడం కూడా చూస్తుంటే ఆయన ఇక రెగ్యులర్ గా పిఠాపురం ఇన్ ఛార్జ్ కాబోతున్నారనే ప్రచారం జోరందుకుంటోంది.

# మోదీకి చంద్రబాబు స్పెషల్ రిక్వెస్ట్ - ఆమోదిస్తే, గేమ్ ఛేంజర్..!



అమరావతి : ఏపీలో కీలక ఘట్టానికు రంగం సిద్దం అవుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ వెళ్లనున్నారు. ఈ నెల 18న ప్రధాని మోదీతో సమావేశం కానున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి తొమ్మది నెలలు పూర్తయింది. దీంతో, పాలనా పరంగా నిర్ణయాలను వేగవంతం చేయాలని చంద్రబాబు భావిస్తున్నారు. అందులో భాగంగా ఈ సారి ఢిల్లీ పర్యటన కీలకంగా మారుతోంది. మోదీ తో భేటీ వేళ చంద్రబాబు స్పెషల్ రిక్వెస్ట్ చేసేందుకు సిద్దమైనట్లు తెలుస్తోంది. ప్రధాని మోదీ ఈ మేరకు అంగీకారం తెలిపితే ఏపీకి కీలక మలుపు అయ్యే అవకాశం కనిపిస్తోంది.

ఢిల్లీకి చంద్రబాబు : ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజుల పర్యటనకు ఢిల్లీ వెళ్లనున్నారు.18వ తేదీ ఉదయం ప్రధానితో భేటీ కానున్నారు. ఆర్దిక సంవత్సరం ముగింపు వేళ ఆర్దికంగా శాఖల వారీగా ఏపీకి దక్కే ప్రయోజనాల పైన చంద్రబాబు కసరత్తు చేసారు. కొత్త ప్రతిపాదనలతో ఢిల్లీకి వెళ్తున్నారు. ఇదే సమయంలో ప్రధానితో భేటీ వేళ అమరావతి పైన కీలక చర్చ జరగనుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాజధాని అమరావతి పైన ప్రత్యేకంగా ఫోకస్ చేసింది. కేంద్రం సైతం అమరావతి కి ఆర్ది కంగా తోడ్పాటు అంది స్తోంది. ప్రపంచ బ్యాంకు నుంచి రూ 13 వేల కోట్ల రుణం మంజూరు కాగా, కేంద్రం రూ 1500 గ్రాంట్ గా ఆమోదించింది.

రాజధాని పనులు : అమరావతిలో తిరిగి పనులు ప్రారంభానికి ఇప్ప టికే నిర్ణయం తీసు కున్నారు. ఇదే సమయంలో అమరావతికి ప్రధాని మోదీని ఈ పర్యటన లో చంద్రబాబు ఆహ్వానించనున్నారు. అమరావతి రాజ ధానికి 2015 అక్టోబర్ 21న ప్రధాని మోదీ శంకుస్థాపన చేసారు. ఆ తరువాత అమరావతి వేదికగా కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. జగన్ ముఖ్యమంత్రి అయిన తరువాత మూడు రాజధా నుల అంశం తెర మీదకు తీసుకు రావటంతో అమరావతి పూర్తిగా నిలిచిపోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అమరావతి పనుల కోసం ముందుగా ఆర్దిక వనరుల సమీకరణ పైన ప్రత్యేకంగా ఫోకస్ చేసింది. ప్రపంచ బ్యాంకు - ఏడీబీ నుంచి రూ 13 వేల కోట్ల మేర రుణం అమరావతికి మంజూరు అయింది. అదే విధంగా ఇతర ఆర్దిక సంస్థల నుంచి రుణాలు సేకరిస్తున్నారు. ఇప్పటికే పెండింగ్ లో ఉన్న పనుల ప్రారంభానికి టెండర్లు ఆహ్వానించారు.

అమరావతికి ప్రధాని : ప్రధానిని ఆహ్వానించటం ద్వారా అమరావతి పనులు తిరిగి ప్రారంభ వేడుకను గణంగా నిర్వహించేందుకు సిద్దం అవుతున్నారు. ఏప్రిల్ లో ఈ మేరకు వేడుకలా నిర్వహణ కోసం ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ప్రధాని షెడ్యూల్ మేరకు ముహూర్త తేదీ ఖరారు చేయాల్సి ఉంది. ఇప్పటికే రాజధాని అమరావతి లో రూ రూ.64,721 కోట్ల ఖర్చుతో పనులు చేపడుతున్నారు. అమరావతి నిర్మాణం కోసం ప్రపంచ బ్యాంకుతో పాటుగా హడ్కో రూ 11 వేల రుణం ఇచ్చేందుకు అంగీకారం తెలిపింది. తాజాగా రాజధాని పనులకు రాష్ట్ర ప్రభుత్వం టెండర్లు ఖరారు చేసింది. 2028 నాటికి లక్ష్యంగా ప్రధాన నిర్మాణాలు పూర్తి చేయాలని ప్రభుత్వం కార్యాచరణ సిద్దం చేసింది. ఇక, ప్రధాని రావటం ద్వారా అమరావతి వైపు దేశం మొత్తం ఇటు చూస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ప్రధాని పర్యటన పైన చంద్రబాబు సమావేశంలో ఖరారు అయ్యే అవకాశం కనిపిస్తోంది.

# దీర్ఘకాలంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి: సిపిఎం డిమాండ్



రాయల్ జర్నలిజం ( కాకుమాను)

కొండపాటూరు గ్రామం ఎస్టీ కాలనీలో దీర్ఘకాలంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని ప్రజా చైతన్య యాత్రలో సిపిఎం పార్టీ సోమవారం డిమాండ్ చేసింది.కాకుమాను మండలం కొండపాటూరు, కాకుమాను గ్రామాలలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్రలను చేపట్టారు. కొండపాటూరు ఎస్టీ కాలనీలో సుదీర్ఘకాలంగా సమస్యలు పేరుకుపోయి ఉన్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ కొండపాటూరు గ్రామంలోని ఎస్టీ కాలనీలో సుమారు 200 కుటుంబాలు నివాసం ఉంటున్నాయని, 50 కుటుంబాలకు ఇళ్ల స్థలాలు లేవని, చెరువు పోరంబోకులో 40 కుటుంబాలు దీర్ఘకాలంగా ఇల్లు వేసుకుని నివాసం ఉంటున్నారని తెలిపారు. అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు,పట్టాలు మంజూరు చేయాలని కోరారు. కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలం సేకరించి, హాలు నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. కొత్తగా వివాహం జరిగిన కుటుంబాలకు రేషన్ కార్డులు మంజూరు చేయాలని, వృద్ధాప్య, వితంతు పెన్షన్లు కూడా మంజూరు చేయాలని కోరారు. కొండపాటూరు ఎస్సీ కాలనీలో స్మశాన స్థలం గ్రామానికి దూరంగా ఉందని, స్మశాన వాటికకు వెళ్లే దారి అధ్వానంగా ఉందని తెలిపారు. వర్షం వస్తే మోకాళ్ళ లోతు నీళ్లల్లో శవాలు ఖననం చేయాల్సిన పరిస్థితి ఉందని తెలిపారు. స్మశాన స్థలం కూడా కేవలం 75 సెంట్లు మాత్రమే ఉన్నదని, పక్కనే ఒక ఎకరం పొలం కొని, ఎస్సీ స్మశాన వాటికకు కేటాయించాలని కోరారు. స్మశానానికి మెరక తోలాలని, నీడకు షెడ్డు నిర్మాణం చేపట్టాలని, బోరు వేసి నీటి సౌకర్యం కల్పించాలని కోరారు. ఆక్రమణలకు గురికాకుండా చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలన్నారు. కొండపాటూరు లో ముస్లిం స్మశాన స్థలం ఇరుకుగా ఉందని, ఊరి మధ్యలో ఉండటంవల్ల చుట్టుపక్కల వారికి ఇబ్బందిగా ఉంటుంనట్లు తెలిపారు. ఊరి అవతల ఒక ఎకరం స్థలం ముస్లిం స్మశాన వాటికకు కేటాయించాలని కోరారు. కాకుమాను మండల ఆరోగ్య కేంద్రం ఎదురు నివాసం ఉంటున్న ఎస్టీలకు ఇంతవరకు రేషన్ కార్డులు ఇవ్వలేదని, ఇళ్ల స్థలాలు లేక కాల్వ ఒడ్డున నివాసం ఉంటున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వీరికి ఇల్ల స్థలాలు ఇచ్చి, ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. ప్రజా చైతన్య యాత్రలలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కారం అయ్యేవరకు ఆందోళనలు, పోరాటాలు కొనసాగిస్తామని అధికార పార్టీని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు, కొత్త వెంకటశివరావు, జంపని రామారావు, దేవరకొండ శ్రీనివాసరావు, నల్లమోతు రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ

కాకినాడ మార్చి , 17 :సోమవారం ఈ కార్యక్రమమునకు 71 మంది ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలను జిల్లా ఎస్పీ కి స్వయంగా తెలియచేసుకున్నారు.ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి, సకాలంలో సమస్యలు పరిష్కరించవలసిందిగా ఆదేశాలు, సూచనలు ఇచ్చారు.జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలోను, సర్కిల్ కార్యాలయాలలోను, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని, ఆ ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి, సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు ఎంజేవి భాస్కరరావు అదనపు ఎస్పీ (పరిపాలన)పాల్గొన్నారు.

# అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం..



హైదరాబాద్: అమెరికాలోని ఫ్లోరిడాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. మృతులు రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం టేకులపల్లికి చెందిన వారిగా గుర్తించారు. అయితే ఈ ప్రమాద ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు జరిగింది. ఫ్లోరిడాలో జరిగిన కారు యాక్సిడెంట్‌లో ముగ్గురు తెలంగాణ వాసులు మృతి చెందారు. మృతులు రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం టేకులపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి కుమార్తె ప్రగతి రెడ్డి (35), ఆమె కుమారుడు హార్వీన్ (6), ప్రగతి రెడ్డి అత్త సునీత (56)గా గుర్తించారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందటంతో స్వగ్రామం టేకులపల్లిలో విషాధ చాయలు అలుముకున్నాయి.యాక్సిడెంట్ ఘటనపై టేకులపల్లి మాజీ సర్పంచ్, మృతురాలు ప్రగతి రెడ్డి తండ్రి మోహన్ రెడ్డి స్పందించారు. తనకు ఇద్దరు కుమార్తెలు అని చెప్పిన ఆయన చిన్న కుమార్తె ప్రస్తుత యాక్సిడెంట్‌లో చనిపోయినట్లు తెలిపారు. ఆదివారం సెలవు దినం కావటంతో సమీపంలోని ఫ్లోరిడాకు పిక్నిక్ కోసం వెళ్లినట్లు వెల్లడించారు. పిక్నక్ అనంతరం తిరుగు ప్రయాణంలో జరిగిన కారు ప్రమాదంలో చిన్న కుమార్తె ప్రగతి రెడ్డి, మనవడు హార్వీన్, ప్రగతి అత్త సునీత ప్రాణాలు కోల్పోయినట్లు కన్నీరు పెట్టుకున్నారు. ఈ విషయం అక్కడే ఉన్న తమ పెద్ద కుమార్తె ద్వారా తెలిసిందని అన్నారు.గత 13 ఏళ్లుగా ప్రగతి అమెరికాలోనే ఉంటుందని.. ఆమె మృతితో తమ కుటుంబం ఆరిపోయిందన్నారు. తమ అల్లుడు కుటుంబంలోనూ చీకట్లు కమ్ముకున్నాయని రోధించారు. అమెరికాకు వెళ్లేందుకు టికెట్లు బుక్ చేసుకున్నామని తెలిపారు. అయితే ఈ యాక్సిడెంట్ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.హైదరాబాద్‌లో కారు బీభత్సం.. ఇదిలా ఉండగా హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో ఓ కారు బీభత్సం సృష్టించింది. ఇవాళ ఉదయం రోడ్డుపై వేగంగా దూసుకెళ్తూ.. అదుపు తప్పింది. రోడ్డు మధ్యలో ఉన్న మెట్రో ఫిల్లర్, డివైడర్‌ను బలంగా ఢీకొట్టింది. కృష్ణానగర్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. యాక్సిడెంట్ అనంతరం కారు రోడ్డుకు అడ్డంగా నిలిచిపోయింది. ఈ ఘటనలో కారు డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన స్థానికులు అతడిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్ మద్యం మత్తే ప్రమాదానికి కారణంగా పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు.

# టెస్లా కోసం ఏపీ ప్రయత్నాలు.. ఆ మూడు ప్రాంతాల్లో భూములు సిద్ధం!




అమరావతి : భారత్‌లో తమ కార్ల తయారీ యూనిట్ ప్రారంభిస్తామని ఇటీవల ప్రపంచ కుబేరుడు, టెస్లా కంపెనీ సీఈఓ ఎలాన్ మస్క్ ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో ఈ ప్లాంట్ కోసం గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు సహా పలు రాష్ట్రాలు పోటీపడుతున్నాయి. భారీగా ప్రోత్సహకాలు ఇవ్వడానికి సిద్ధమయ్యాయి. ఈ నేపథ్యంలో ఏపీలోని కూటమి ప్రభుత్వం అప్రమత్తమైంది. ఏఐ సాంకేతికతో రూపొందించిన ఎలక్ట్రిక్ కార్ల ప్లాంట్ మన రాష్ట్రంలోనే పెట్టేలా టెస్లా ప్రతినిధులతో చర్చలు జరుపుతోంది.ఎలక్ట్రిక్ కార్ల దిగ్గజం టెస్లా భారత్‌లో ప్లాంట్ ఏర్పాటుకు ఆసక్తి చూపుతోన్న విషయం తెలిసిందే. ఈ ప్లాంట్‌ను దక్కించుకోడానికి కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు రాష్ట్రాలు పోటీపడుతున్నాయి. ఈ క్రమంలో టెస్లాను తీసుకొచ్చేందుకు ఏపీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. దీనిని అవకాశంగా మలుచుకోవాలని భావిస్తోంది. రాష్ట్రంలో పరిశ్రమల ప్రోత్సాహానికి ప్రభుత్వం భారీగా రాయితీలు ఇస్తోంది. వీటికి తోడు పొడవైన తీరప్రాంతం, నౌకాశ్రయాలు, జాతీయ రహదారులు ఉండటం అనుకూలించే అంశం. ఈ సానుకూలతలను చూపించి.. టెస్లాను తీసుకొచ్చేలా కొద్ది రోజులుగా సంప్రదింపులు జరుపుతోంది.గత నెలలో అమెరికా పర్యటనకు వెళ్లిన ఐటీ మంత్రి నారా లోకేశ్.. టెక్సాస్‌లోని టెస్లా సంస్థ ప్రతినిధులతో భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలని ఆయన కోరారు. ఒకవేళ అన్ని అనుకూలించి పరిశ్రమ ఏర్పాటుకు టెస్లా ముందకొస్తే అప్పటికప్పుడు భూసేకరణ సాధ్యం కాదు. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఉన్న ఇండస్ట్రియల్ కారిడార్లలో భూములను కేటాయించేందుకు సిద్ధం చేస్తున్నారు. గతవారం ఏపీఐఐసీ ఛైర్మన్ ఎం.రామరాజు.. మేనకూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్‌ను సందర్శించి.. టెస్లా వస్తే కేటాయించాల్సిన భూమి, అక్కడి వసతులను పరిశీలించారు.తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం మేనకూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో ఖాళీగా ఉన్న భూమిలో 500 ఎకరాలను టెస్లాకు కేటాయించాలని భావిస్తున్నారు. అలాగే, అదే జిల్లాలోని సత్యవేడు నియోజకవర్గంలోని శ్రీసిటీ, కృష్ణపట్నం పోర్టుకు అనుసంధానంగా అభివృద్ధి చేస్తున్న క్రిస్ సిటీలోని భూములనూ కూడా అధికారులు పరిశీలిస్తున్నారు.మేనకూరు, క్రిస్ సిటీ, శ్రీసిటీలకు చెన్నై నగరం 120 కిలోమీటర్ల దూరంలో ఉండటం, కృష్ణపట్నం పోర్టు, తిరుపతి, చెన్నై ఎయిర్‌పోర్టులు, నేషనల్ హైవేలు దగ్గరగా ఉండటంతో పరిశ్రమ ఏర్పాటుకు అనుకూలంగా ఉంటుందని యోచిస్తున్నారు. 2016లో కియా కోసం పలు రాష్ట్రాల నుంచి తీవ్రపోటీ ఎదురైనా.. చివరకు ఏపీవైపే మొగ్గుచూపింది. దీంతో అనంతపురం జిల్లాలో కియా పరిశ్రమ ఏర్పాటైంది. ఇదే తరహాలో టెస్లానూ తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు ముమ్మరంగా సాగిస్తున్నారు. మరి ఈ ప్రయత్నాలు ఏ మేరకు ఫలిస్తాయో మరి కొద్ది రోజుల్లోనే తేలిపోనుంది.

# ఏప్రిల్ 9 నుంచి బడి పిల్లలకు సమ్మెటివ్-2 పరీక్షలు.. వేసవి సెలవులు ఎప్పట్నుంచంటే?



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాఠశాలలకు ఒంటి పూట బడులు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. మార్చి 15 నుంచి అన్ని పాఠశాలల్లో ఒండి పూట బడులు ప్రారంభమైనాయి. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు బడులు పనిచేస్తున్నాయి. అంటే మధ్యాహ్నం విద్యార్ధులకు భోజనం అందించి ఇళ్లకు పంపించేస్తారన్నమాట. అయితే విద్యార్థులకు వేసవి సెలవులకు ముందే వార్షిక పరీక్షలు నిర్వహించవల్సి ఉంది. ఇందుకోసం ఒకటి నుంచి తొమ్మిది తరగతి విద్యార్థులకు సమ్మెటివ్ 2 (ఎస్ఏ-2) పరీక్షలు ఏప్రిల్ 9 నుంచి 17 వరకు నిర్వహించను న్నారు.పరీక్షల అనంతరం జవాబుపత్రాలను కూడా వెంటనే మూల్యాంకనం చేసి, మార్చి 23న ఫలితాలు వెల్లడించను న్నారు. అనంతరం తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసి, ప్రోగ్రెస్ కార్డులు అందించాలని విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం మార్చి 24 నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవులు ఇస్తారు. తిరిగి జూన్ 12వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలు తెరచుకోనున్నాయి.

ఇక ఐటీఐల్లో యువతకు ఉపాధి కల్పించే కోర్సులు..
తెలంగాణ కార్మికశాఖ

తెలంగాణ రాష్ట్రంలోని పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా, యువతకు ఉపాధి కల్పించే కొత్తకోర్సులను పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ)ల్లో ప్రవేశపెట్టనున్నట్లు కార్మికశాఖ ముఖ్యకార్యదర్శి సంజయ్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. కొత్త నైపుణ్య కోర్సులతో ఐటీఐలను బలోపేతం చేయాలని రేవంత్ సర్కార్ నిర్ణయించించిందని, ఈ మేరకు ప్రైవేటు సంస్థల్ని భాగస్వామ్యం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మార్చి 16న హైదరాబాద్‌లో ఉపాధి కల్పనశాఖ, సెంటర్‌ఫర్ గుడ్‌గవర్నెన్స్ (సీజీజీ) సంయుక్త ఆధ్వర్యంలో లైఫ్‌సైన్సెస్ రంగంలో 'మెరుగైన భవిష్యత్తుకు నైపుణ్య తెలంగాణ' అనే అంశంపై సమావేశం జరిగింది. ఈ సమావేశంలో లైఫ్‌సైన్సెస్ ఆధారిత రంగాల్లో యువత నైపుణ్యాలు, భవిష్యత్తు అవసరాలు, సామాజిక, ఆర్థిక అంశాలు, సవాళ్లు, తీసుకోవాల్సిన చర్యలు వంటి తదితర అంశాలపై చర్చించారు.

# తెలుగు యూనివర్సిటీ పేరు మార్పుపై రగడ.. పెల్లుబికిన ఆగ్రహం




హైదరాబాద్ : ఎంతో చారిత్రక నేపథ్యం ఉన్న పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ పేరు త్వరలో మారనుంది. బదులుగా ప్రముఖ తెలంగాణ కవి సురవరం ప్రతాప్‌రెడ్డి పేరును ఆ యూనివర్సిటీకి పెట్టనున్నారు. ఈ మేరకు తెలుగు విశ్వవిద్యాలయం చట్టానికి సవరణ చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మార్చి 15న అసెంబ్లీలో బిల్లు కూడా ప్రవేశపెట్టగా.. మంత్రి మండలి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. గత సెప్టెంబరు 20న జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో సురవరం పేరు పెట్టాలని నిర్ణయించగా.. ఈ మేరకు అసెంబ్లీలో తీర్మానం చేశాఉ. పదో షెడ్యూల్‌లో ఈ వర్సిటీ ఉండటంతో ఇప్పటివరకు పేరు మార్చలేదు. రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు పూర్తయిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి కేవలం తెలంగాణ విద్యార్థులకు మాత్రమే ఈ యూనివర్సిటీలో ప్రవేశాలను పరిమితం చేశారు. దీంతో 1985 డిసెంబరు 2న స్థాపించిన తెలుగు యూనివర్సిటీ పేరును రేవంత్ ప్రభుత్వం మార్చింది.

'వర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును తొలగించడం సరికాదు.. ఆయనను అవమానించడమే'

తెలుగు యూనివర్సిటీకి ఉన్న పొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్‌లోని శ్రీరాములు జయంతి సందర్భంగా కేంద్ర బండి సంజయ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పొట్టి శ్రీరాములు గొప్ప దేశభక్తుడు. అలాంటి మహనీయుని పేరును తొలగించాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. సురవరం ప్రతాప్‌రెడ్డి అంటే మాకు గౌరవం ఉంది. ఆయన తెలుగు భాష ఉన్నతికి కృషి చేశారు. తెలుగు భాషాభివృద్ధి కార్యక్రమాలకు ఆయన పేరును జరిపితే బాగుంటుంది. కానీ వర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును తొలగించడం ఆయనను అవమానించడం అవుతుంది. ఆంధ్రా మూలాలు ఉన్న పొట్టి శ్రీరాములు పేరును తొలగించిన కాంగ్రెస్ సర్కారు.. ఎన్టీఆర్ పార్కు, కాసు బ్రహ్మానందరెడ్డి, నీలం సంజీవరెడ్డి పార్కుల పేర్లను, కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియం పేరును మార్చగలదా? అంటూ ప్రశ్నించారు. రేవంత్ ప్రభుత్వం తమ తప్పిదాన్ని సరిదిద్దుకొని తెలుగు యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలుగు వర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును తొలగించడంపై ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ బండి సంజయ్‌కు వినతిపత్రం అందజేశారు.

ఎవరీ సురంవరం?

రాష్ట్రంలోని జోగులాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండలం ఇటిక్యాలపాడుకు చెందిన సురవరం ప్రతాపరెడ్డి 1896 మే 28న జన్మించారు. మద్రాస్ ప్రెసిడెన్సీ కాలేజీలో న్యాయవాద విద్య అభ్యసించిన బహుముఖ ప్రజ్ఞాశాలి ఆయన. 1952లో వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా హైదరాబాద్ స్టేట్ శాసనసభకు ఎన్నికయ్యారు. ఆ తర్వాత ఏడాదే 1953 ఆగస్టు 25న ఆయన మృతి చెందారు. ఆయన రచించిన ఆంధ్రుల సాంఘిక చరిత్రకు 1955లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు దక్కింది.

# రైతులకు మరో శుభవార్త.. వారి అకౌంట్లోకి రూ.10 వేలు..!



హైదరాబాద్: ఎండల కారణంగా వరి పంటలు ఎండిపోతుండటంతో.. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పరిహారం ఇచ్చేందుకు చర్యల తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. వ్యవసాయ శాఖ ఈ మేరకు గ్రామాలు, మండలాలు, జిల్లాల స్థాయిలో వివరాలు సేకరిస్తోంది. అదనంగా.. నీటి సరఫరా, విద్యుత్ సరఫరా పెంచుకునే చర్యలు కూడా ప్రారంభమయ్యాయి. గతంలో వర్షాల కారణంగా పంట నష్టం జరిగిన రైతులకు నష్టపరిహారం అందించిన రాష్ట్ర ప్రభుత్వం.. పంటలు ఎండి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వనున్నారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.తెలంగాణలో తీవ్ర ఎండల కారణంగా రైతులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ ఏడాది వేసవి మరింత కఠినంగా మారినందున భూగర్భ జలాలు తగ్గిపోయాయి. దీంతో పంటలు నీటి కొరత కారణంగా ఎండిపోతున్నాయి. దీనికి తోడు పశువుల కోసం పంటలు మేతగా మారిపోతున్నాయి. ఈ నేపథ్యంలో రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పరిహారం అందించేందుకు వ్యూహాలు రూపొందిస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు వ్యవసాయ శాఖ, రైతుల పంటల వివరాలను సేకరించాలని నిర్ణయించింది. క్షేత్రస్థాయిలో పంటలు ఎండిపోతున్న ప్రాంతాలను గుర్తించి.. ఆయా గ్రామాలు, మండలాల వారీగా పంటల వివరాలు సేకరించాలని.. రెండు రోజుల క్రితం మండలాధికారులకు వ్యవసాయ శాఖ ఆదేశాలు జారీ చేసింది. క్షేత్ర స్థాయిలో సర్వే తరువాత పంటలపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.అయితే.. ఈ ఏడాది పంటల సాగు విస్తీర్ణం పెరిగింది. రాష్ట్ర ప్రభుత్వం వరి సాగుకు బోనస్ అందించడంతో రైతులు పెద్ద ఎత్తున వరి పంటను సాగు చేశారు. ఈ ఏడాది 45 లక్షల ఎకరాల్లో వరి పంటను వేశారు. ఇది గత ఏడాదితో పోలిస్తే దాదాపు 8 లక్షల ఎకరాలు ఎక్కువ. అయితే.. ఈ భారీ విస్తీర్ణంలో సాగు చేసిన పంటలకు భూగర్భ జలాల తగ్గుదలతో పెద్దమొత్తంలో నష్టం కలిగింది.పంటలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించడంతో.. ఇటీవల సీఎస్ శాంతి కుమారి నేతృత్వంలో.. కలెక్టర్లు, వ్యవసాయ, ఇరిగేషన్ ఇంజినీర్లు, ఉద్యానవన శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో యాసంగి సీజన్‌లో సాగు చేస్తున్న వరి పంటకు నీటి సమస్యల్ని పరిష్కరించేందుకు సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.ప్రభుత్వ అధికారులు ఎండిన పంటల పరిస్థితి తెలుసుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. మండల స్థాయిలో.. తహసీల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారులు.. నీటి పారుదల శాఖలోని డీఈఈ, ఏఈఈలతో సహా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. పంటలు ఎండిపోకుండా తగిన సూచనలు ఇచ్చేందుకు విద్యుత్ శాఖ అధికారులు కూడా సమన్వయంతో పని చేస్తున్నారు. నీటిని సమర్థవంతంగా వాడుకునేందుకు రైతులకు మార్గదర్శకాలు ఇవ్వడం.. ఆయా ప్రాంతాలలో నీటి వనరులను సమర్థవంతంగా ఉపయోగించేందుకు సూచనలు చేయడం జరుగుతుంది.గత సంవత్సరంలో అకాల వర్షాలు పంటలకు తీవ్ర నష్టాన్ని కలిగించాయి. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎకరానికి రూ. 10 వేల పరిహారం ఇచ్చి ఆదుకుంది. ఈ క్రమంలో ప్రభుత్వం ఈ సీజన్లో ఎండల కారణంగా పంటల నష్టం అధికంగా ఉంటే.. రైతులకు పరిహారం అందించే ప్రక్రియను త్వరగా ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. ఎకరానికి రూ. 8 వేల నుంచి రూ. 10 వేల వరకు పరిహారం ఇచ్చేలా ప్రణాళికలు రూపొందించాలని వ్యవసాయ శాఖ అధికారులకు ప్రభుత్వం సూచించినట్లు తెలిసింది. ఇటువంటి పరిస్థితులు ఎదురైన సందర్భంలో అన్నదాతల విషయంలో నిర్లక్ష్యం చేయకుండా.. ముందస్తు ప్రకటనతో రైతుల ఆత్మహత్యలు జరగకుండా నివారించవచ్చనేది ప్రభుత్వం భావిస్తోంది. ప్రాజెక్టుల కింద సాగు చేసిన రైతులు.. చివరి ఆయకట్టులో పంటలు ఎండినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. అంతే కాకుండా.. చాలా ప్రాంతాల్లో బోరు బావుల కింద వేసిన పంటలు కూడా ఎండిపోయినట్లు అధికారులు గుర్తించారు.

# వైసీపీ ముఖ్య నేతలకు సాయిరెడ్డి ఉచ్చు- జగన్ బిగ్ డెసిషన్..!



అమరావతి : ఏపీ రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. వైసీపీ లో కొందరు ముఖ్య నేతలకు సాయిరెడ్డి టెన్షన్ మొదలైంది. వైసీపీ హయాంలో చోటు చేసుకున్న అక్రమాల పైన కూటమి ప్రభుత్వం విచారణ సాగిస్తున్న వేళ సాయిరెడ్డి కీలక వ్యక్తుల పేర్లు ప్రస్తావించి.. వారికి ఉచ్చు బిగించారు. కూటమికి ఈ పరిణామాలు వరంగా మారుతున్నాయి. దీంతో, జగన్ అలర్ట్ అయ్యారు. ముఖ్య నేతలతో సమావేశం ఏర్పాటు చేసారు. రానున్న రెండు రోజుల్లో కీలక పరిణామాలు చోటు చేసుకునే అవకాశం కనిపిస్తోంది.

**సాయిరెడ్డి వ్యాఖ్యలతో :** వైసీపీ మాజీ ముఖ్య నేత విజయ సాయిరెడ్డి ఇప్పుడు ఆ పార్టీ ముఖ్య నేతలకు టెన్షన్ గా మారారు. తాజాగా కాకినాడ పోర్టు గురించి సీఐడీ విచారణకు హాజరైన సాయిరెడ్డి రెండు ప్రధాన అంశాల పైన కీలక వ్యాఖ్యలు చేసారు. పోర్టు వ్యవహారంలో అంతా సుబ్బారెడ్డి తనయుడు విక్రాంత్ రెడ్డి కర్మ, కర్త, క్రియగా పేర్కొన్నారు. పరోక్షంగా విక్రాంత్ రెడ్డి మొత్తం వ్యవహారం నడిపారనే అభియోగాల వేళ సాయిరెడ్డి వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. అదే సమయంలో లిక్కర్ స్కాంలోనూ ఆసక్తి కర అంశాలను ప్రస్తావించారు. కసిరెడ్డి రాజశేఖర రెడ్డి లిక్కర్ స్కాంలో సూత్రధారి .. పాత్రధారిగా పేర్కొన్న సాయిరెడ్డి.. భవిష్యత్ లో అవసరమైతే మరిన్ని అంశాలను వెల్లడిస్తానంటూ పార్టీ నేతల కు కొత్త ట్విస్ట్ ఇచ్చారు.

**విచారణల పర్వం :** ఇటు లిక్కర్ స్కాం లో సీఐడీ విచారణ వేగవంతం చేసింది. అనేక కీలక అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. అసలు.. టెండర్ల ఖరారు నుంచి అమ్మకాల వరకు చోటు చేసుకున్న పరిణామాల పైన సీఐడీ ఆరా తీస్తోంది. ఈ వ్యవహారంలో ఇప్పటికే ఎంపీ మిథున్ రెడ్డి లక్ష్యంగా టీడీపీ తమ సోషల్ మీడియా ఖాతాలో సంచలన ఆరోపణలు చేసింది. మిథున్ రెడ్డి సైతం తమ పైన రాజకీయ కోణంలోనే ఆరోపణలు చేస్తున్నారని చెప్పుకొచ్చారు. ఇటు లిక్కర్ స్కాంలో వైసీపీ ముఖ్య నేతలకు ఉచ్చు బిగుస్తోందనే చర్చ కూటమి ముఖ్య నేతల్లో జరుగుతోంది. త్వరలోనే నోటీసులు ఇస్తారనే ప్రచారం సాగుతోంది. సాయిరెడ్డి తాజాగా చేసిన వ్యాఖ్యలను విచారణలో పరిగణలోకి తీసుకునే అవకాశం ఉందని చెబుతున్నారు.

**జగన్ వాట్ నెక్ట్స్ :** ఇక, సాయిరెడ్డి తాజాగా పరోక్షంగా జగన్ ను ఉద్దేశించి మరో ట్వీట్ చేసారు. కోటలో రాజు ప్రజ ల్లోకి రావాలని సూచించారు. కోటరీ మాటలు వింటే కోట కూలి పోతుందని.. రాజ్యం పోతుందని సాయి రెడ్డి చెప్పుకొ చ్చారు. సీఎంగా ఉన్న సమయంలో జగన్ ప్రజలను కలవని అంశాన్ని.. ఇప్పటికైనా ఇక ప్రజల్లోకి రావాలనే విషయాన్ని జగన్ కు సూచించారు. ఇటు జగన్ పార్టీ నియామకాలు పూర్తి చేయాలని నిర్ణయించారు. సాయిరెడ్డి వ్యాఖ్యల పైన పార్టీ నేతలు స్పందిస్తున్నారు. జగన్ తాజాగా సాయిరెడ్డి వ్యాఖ్యల గురించి ముఖ్య నేతలు ప్రస్తావన చేసినా.. స్పందించలేదని తెలుస్తోంది. ఇక.. వచ్చే నెల నుంచే జిల్లా పర్యటనలు చేయాలని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. కాగా, పోర్టు వివాదం .. లిక్కర్ స్కాంలో ఇప్పుడు సాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలతో.. ఈ కేసుల్లో తదు పరి విచారణలో సాయిరెడ్డి పాత్ర ఉంటుందా.. ఏం చేయబోతున్నారనే ఉత్కంఠ పార్టీలో కనిపిస్తోంది.

# ఏపీలో కరెంటు ఛార్జీలు తగ్గుతాయా ? ఈఆర్సీలో ట్రాన్స్ కో పిటిషన్ ..!



అమరావతి : ఏపీలో విద్యుత్ ఛార్జీల పెంపు తప్ప తగ్గింపు మాటే తెలియని వినియోగదారులకు ఓ గుడ్ న్యూస్. ఇప్పటివరకూ నష్టాల పేరుతో వినియోగదారులపై ప్రతీ నెలా ఏదో విధంగా ట్రూఅప్ ఛార్జీల భారం మోపుతూ వస్తున్న డిస్కంలు ఇప్పుడు ట్రూడౌన్ స్థితికి చేరుకున్నాయి. దీంతో ఆ మేరకు తమ నష్టాలు తగ్గి లాభాల్లోకి వస్తామని అంచనా వేస్తున్న విద్యుత్ సంస్థలు.. విద్యుత్ నియంత్రణ మండలికి కీలక ప్రతిపాదన చేశాయి. దీన్ని ఈఆర్సీ ఆమోదిస్తే విద్యుత్ ఛార్జీలు తగ్గడం ఖాయంగా కనిపిస్తోంది.ప్రతీ ఏటా విద్యుత్ పంపిణీ సంస్థలు తమకు విద్యుత్ ఉత్పత్తికి అయిన ఖర్చు ఆధారంగా ఛార్జీల వసూలుకు విద్యుత్ నియంత్రణ మండలికి ముందస్తుగా ప్రతిపాదనలు ఇస్తాయి. ఆ ప్రతిపాదనలకు మించి వాస్తవ ఖర్చు అయితే అప్పుడు ట్రూఅప్ ఛార్జీల పేరుతో వాటిని వసూలు చేసుకుంటుంటాయి. ఇలా గత కొన్నేళ్లుగా ట్రూఅప్ ఛార్జీల భారం వినియోగదారులపై తీవ్ర స్థాయిలో ఉంటోంది. కానీ ఈఆర్సీకి ఇచ్చిన ప్రతిపాదనల కంటే తక్కువ ఖర్చు అయితే ట్రూడౌన్ అవుతుంది. అప్పుడు తమకు మిగిలిన డబ్బును తిరిగి వినియోగదారులకు డిస్కంలు సర్దుబాటు చేయాల్సి ఉంది. ఈ మేరకు ఈఆర్సీకి ప్రతిపాదన ఇచ్చాయి. రాష్ట్ర పరిధిలో మూడు విద్యుత్ పంపిణీ సంస్థలు(డిస్కంలు) ఉన్నాయి. ఈ మూడింటికీ కలిపి గత ఐదేళ్లలో అంటే 2019 నుంచి 2024 మధ్య ట్రూ డౌన్ అయినట్లు అంటే వాస్తవ ఖర్చు ఈఆర్సీ అనుమతించిన దాని కంటే రూ.1059 కోట్లు తక్కువగా అయినట్లు డిస్కంలు తెలిపాయి. ఈ మేరకు ఈపీడీసీఎల్ రూ.383.84 కోట్లు, ఎస్పీడీసీఎల్ రూ.428.56 కోట్లు, సీపీడీసీఎల్ రూ.247.35 కోట్లు ట్రూడౌన్ అయినట్లు ఈఆర్సీకి తెలిపాయి. ఇలా మొత్తం రూ.1059 కోట్లను వినియోగదారులకు సర్దుబాటు చేసేందుకు అనుమతి కోరుతూ ట్రాన్స్ కో ఈఆర్సీలో పిటిషన్ దాఖలు చేసింది. దీన్ని ఈఆర్సీ ఆమోదిస్తే ఆ మేరకు కస్టమర్లకు బిల్లులు తగ్గబోతున్నాయి.

# వర్మకు శాశ్వతంగా చెక్ పెట్టబోతున్న పవన్ ? ఆయనకు కీలక బాధ్యతలు..!



అమరావతి : ఏపీ రాజకీయాల్లో ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశమవుతున్న నియోజకవర్గం పిఠాపురం. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గత ఎన్నికల్లో పోటీ చేసి తొలిసారి గెలిచిన నియోజక వర్గం కావడంతో దీనికి ప్రాధాన్యత పెరిగింది. అదే సమయంలో ఆయన విజయానికి దోహదం చేసిన టీడీపీ నేత ఎస్వీఎస్ఎన్ వర్మకు ఇచ్చిన ఎమ్మెల్సీ హామీని నిలబెట్టుకోకపోవడంతో పాటు తిరిగి ఎదురుదాడి చేస్తున్నారన్న విమర్శల్ని జనసేన మోయాల్సి వస్తోంది. దీంతో ఈ సమస్యకు శాశ్వతంగా చెక్ పెట్టేందుకు పవన్ సిద్ధమవుతు న్నట్లు తెలుస్తోంది.పిఠాపురంలో పవన్ కళ్యాణ్ విజయానికి దోహదం చేసిన వర్మను ఉద్దేశించి తాజాగా పార్టీ ఆవిర్భావ సభలో ఆయన సోదరుడు నాగబాబు చేసిన వ్యాఖ్యలు తీవ్ర విమర్శలకు కారణమయ్యాయి. పవన్ విజయానికి పిఠాపురం ప్రజలే కారణమని వారు కాకుండా ఇంకెవరైనా తాము కారణం అనుకుంటే వారి ఖర్మ అంటూ వర్మపై పరోక్షంగా నాగబాబు వేసిన సెటైర్లు విమర్శలకు కారణమయ్యాయి. దీనిపై వర్మ కూడా రగిలిపోతున్నట్లు తెలుస్తోంది.అదే సమయంలో పిఠాపురంలో జరిగిన జనసేన ఆవిర్భావ సభలో నాగబాబు చేసిన కామెంట్స్ యథాలాపంగా చేసినవి కాదని, వాటి వెనుక మర్మం ఉన్నట్లు తెలుస్తోంది. నాగబాబు ఈ కామెంట్స్ ను ఇకపైనా కొనసాగింపుతో పాటు వాటి డోస్ కూడా పెంచబోతున్నట్లు సమాచారం. వర్మకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చేది తాము కాదని టీడీపీయేనంటూ ఇప్పటికే జనసేన నుంచి మంత్రి నాదెండ్ల మనోహర్ క్లారిటీ ఇచ్చేశారు. అదే సమయంలో వర్మ తమను జనంలో బ్యాడ్ చేస్తున్నారని భావిస్తున్న జనసేన ఇప్పుడు ఆయన్ను నేరుగా టార్గెట్ చేయబోతున్నట్లు తెలుస్తోంది.ఇందులో భాగంగానే నాగబాబు వర్మపై పిఠాపురం సభలో విమర్శలు ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఇలా విమర్శల దాడి కొనసాగించడం ద్వారా వర్మ వ్యవహారానికీ తమకూ సంబంధం లేదని జనసేన చెప్పేయబోతున్నట్లు సమాచారం. అయితే పిఠాపురంతో సంబంధం లేని నాగబాబు వర్మపై విమర్శలు చేస్తే అసలుకే మోసం వస్తుంది కాబట్టి ఆయనకు స్థానిక ఇన్ ఛార్జ్ గా బాధ్యతలు ఇస్తారని తెలుస్తోంది. ఇప్పటికే పిఠాపురంలో పవన్ గెలుపు తర్వాత వరుసగా నాగబాబు అక్కడ పర్యటనలు చేస్తూనే ఉన్నారు. తాజాగా పారిశుధ్య కార్మికులను సన్మానించడం కూడా చూస్తుంటే ఆయన ఇక రెగ్యులర్ గా పిఠాపురం ఇన్ ఛార్జ్ కాబోతున్నారనే ప్రచారం జోరందుకుంటోంది.

# మోదీకి చంద్రబాబు స్పెషల్ రిక్వెస్ట్ - ఆమోదిస్తే, గేమ్ ఛేంజర్..!



అమరావతి : ఏపీలో కీలక ఘట్టానికు రంగం సిద్దం అవుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ వెళ్లనున్నారు. ఈ నెల 18న ప్రధాని మోదీతో సమావేశం కానున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి తొమ్మది నెలలు పూర్తయింది. దీంతో, పాలనా పరంగా నిర్ణయాలను వేగవంతం చేయాలని చంద్రబాబు భావిస్తున్నారు. అందులో భాగంగా ఈ సారి ఢిల్లీ పర్యటన కీలకంగా మారుతోంది. మోదీ తో భేటీ వేళ చంద్రబాబు స్పెషల్ రిక్వెస్ట్ చేసేందుకు సిద్దమైనట్లు తెలుస్తోంది. ప్రధాని మోదీ ఈ మేరకు అంగీకారం తెలిపితే ఏపీకి కీలక మలుపు అయ్యే అవకాశం కనిపిస్తోంది.

ఢిల్లీకి చంద్రబాబు : ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజుల పర్యటనకు ఢిల్లీ వెళ్లనున్నారు.18వ తేదీ ఉదయం ప్రధానితో భేటీ కానున్నారు. ఆర్దిక సంవత్సరం ముగింపు వేళ ఆర్దికంగా శాఖల వారీగా ఏపీకి దక్కే ప్రయోజనాల పైన చంద్రబాబు కసరత్తు చేసారు. కొత్త ప్రతిపాదనలతో ఢిల్లీకి వెళ్తున్నారు. ఇదే సమయంలో ప్రధానితో భేటీ వేళ అమరావతి పైన కీలక చర్చ జరగనుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాజధాని అమరావతి పైన ప్రత్యేకంగా ఫోకస్ చేసింది. కేంద్రం సైతం అమరావతి కి ఆర్ది కంగా తోడ్పాటు అంది స్తోంది. ప్రపంచ బ్యాంకు నుంచి రూ 13 వేల కోట్ల రుణం మంజూరు కాగా, కేంద్రం రూ 1500 గ్రాంట్ గా ఆమోదించింది.

రాజధాని పనులు : అమరావతిలో తిరిగి పనులు ప్రారంభానికి ఇప్ప టికే నిర్ణయం తీసు కున్నారు. ఇదే సమయంలో అమరావతికి ప్రధాని మోదీని ఈ పర్యటన లో చంద్రబాబు ఆహ్వానించనున్నారు. అమరావతి రాజ ధానికి 2015 అక్టోబర్ 21న ప్రధాని మోదీ శంకుస్థాపన చేసారు. ఆ తరువాత అమరావతి వేదికగా కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. జగన్ ముఖ్యమంత్రి అయిన తరువాత మూడు రాజధా నుల అంశం తెర మీదకు తీసుకు రావటంతో అమరావతి పూర్తిగా నిలిచిపోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అమరావతి పనుల కోసం ముందుగా ఆర్దిక వనరుల సమీకరణ పైన ప్రత్యేకంగా ఫోకస్ చేసింది. ప్రపంచ బ్యాంకు - ఏడీబీ నుంచి రూ 13 వేల కోట్ల మేర రుణం అమరావతికి మంజూరు అయింది. అదే విధంగా ఇతర ఆర్దిక సంస్థల నుంచి రుణాలు సేకరిస్తున్నారు. ఇప్పటికే పెండింగ్ లో ఉన్న పనుల ప్రారంభానికి టెండర్లు ఆహ్వానించారు.

అమరావతికి ప్రధాని : ప్రధానిని ఆహ్వానించటం ద్వారా అమరావతి పనులు తిరిగి ప్రారంభ వేడుకను ఘనంగా నిర్వహిం చేందుకు సిద్దం అవుతున్నారు. ఏప్రిల్ లో ఈ మేరకు వేడుకలా నిర్వహణ కోసం ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ప్రధాని షెడ్యూల్ మేరకు ముహూర్త తేదీ ఖరారు చేయాల్సి ఉంది. ఇప్పటికే రాజధాని అమరావతి లో రూ రూ.64,721 కోట్ల ఖర్చుతో పనులు చేపడుతున్నారు. అమరావతి నిర్మాణం కోసం ప్రపంచ బ్యాంకుతో పాటుగా హడ్కో రూ 11 వేల రుణం ఇచ్చేందుకు అంగీకారం తెలిపింది. తాజాగా రాజధాని పనులకు రాష్ట్ర ప్రభుత్వం టెండర్లు ఖరారు చేసింది. 2028 నాటికి లక్ష్యంగా ప్రధాన నిర్మాణాలు పూర్తి చేయాలని ప్రభుత్వం కార్యాచరణ సిద్దం చేసింది. ఇక, ప్రధాని రావటం ద్వారా అమరావతి వైపు దేశం మొత్తం ఇటు చూస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ప్రధాని పర్యటన పైన చంద్రబాబు సమావేశంలో ఖరారు అయ్యే అవకాశం కనిపిస్తోంది.

# ‘తల్లికి వందనం’ అర్హులు వీరే - మార్గదర్శకాలు..!



అమరావతి : ఏపీ ప్రభుత్వం మరో ముఖ్య పథకం అమలుకు సిద్దమైంది. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా తల్లికి వందనం పథకం అమలు దిశగా కసరత్తు వేగవంతం చేసారు. బడ్జెట్ లో ఈ పథకం కోసి నిధులు కేటాయించారు. హామీ ఇచ్చిన విధంగా ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికీ రూ 15 వేలు చొప్పున ఇస్తామని తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. అదే సమయంలో ఈ పథకం అమలుకు సంబంధించి మార్గదర్శకాలు ఇప్పుడు లబ్దిదారుల ఎంపికలో కీలకం కానున్నాయి. మే నెలలో ఈ పథకం నిధులు జమ చేయాలని నిర్ణయించారు.

తల్లికి వందనం పై నిర్ణయం : ఏపీ ప్రభుత్వం వచ్చే ఆర్దిక సంవత్సరంలో పథకాల అమలు దిశగా కార్యాచరణ సిద్దం చేస్తోంది. తల్లికి వందనం అమలు ముఖ్యమంత్రి చంద్రబాబు తల్లికి వందనం పథకం అమలు పైన స్పష్టత ఇచ్చారు. గతంలో ఏ హామీ ఇచ్చామో.. అదే విధంగా అమలు చేస్తామని.. మే నెలలో తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేస్తామని ప్రకటించారు. వచ్చే విద్యా సంవత్సరానికి ముందే మే నెలలో అమలు చేస్తామని హామీ ఇచ్చారు. తాజాగా ఏపీ అసెంబ్లీలో ప్రభుత్వం 2025-26 వార్షిక బడ్జెట్ ను ప్రవేశ పెట్టింది. ఈ మేరకు బడ్జెట్ లో తల్లికి వందనం పథకం అమలు కోసం నిధులు కేటాయించారు. ఎన్నికల సమయంలో కూటమి నేతలు తాము అధికారంలోకి వస్తే తల్లికి వందన పథకం కింద బడి కి వెళ్లే ప్రతీ విద్యార్ధి తల్లి ఖాతాలో రూ 15 వేలు చొప్పున జమ చేస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం కొలువు తీరిన తరువాత ఈ ఏడాది బడ్జెట్ లో ఈ పథకం అమలు కోసం కేటాయింపులు చేసారు.

నిధుల కేటాయింపు : మే నెలలో అమలు చేసేలా మార్గదర్శకాల పై కసరత్తు జరుగుతోంది. 2025-26 బడ్జెట్‌లో రూ. 9407 కోట్లు ఈ పథకానికి కేటాయింపులు చేసారు. గత ప్రభుత్వం సంవత్సరానికి రూ.5,540 కోట్లు కేటాయించగా, గతంతో పోలిస్తే ఇది 50 శాతం అధికం. 2024-25 విద్యాసంవత్సరంలో రాష్ట్రంలో దాదాపు 81 లక్షల మంది విద్యార్ధులు చదువుతున్నారు. అయితే ఇందులో ప్రాధమికంగా 69.16లక్షల మంది ఈ పథకానికి అర్హులుగా విద్యాశాఖ తేల్చినట్లు సమాచారం. ఇదే సమ యం లో విద్యార్ధులకు 75 శాతం హాజరు నిబంధన కొనసాగనుంది. 2025-26 బడ్జెట్‌లో ఈ పథ కానికి నిధులు కేటాయింపుతో ఈ పథకం అమలు కానుంది.

మార్గదర్శకాలు : ఈ పథకం అమలుకు సంబంధించిన విధి విధానాల పైన అధ్యయనం కొనసాగుతోంది. గతంలో వైసీపీ ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను సమీక్షిస్తున్నారు. ఆదాయ పన్ను చెల్లింపు దారులు..తెల్లరేషన్ కార్డు లేనివారిని, 300 యూనిట్ల విద్యుత్ వినియోగించేవారిని, కారు కలిగి ఉన్న వారిని, అర్బన్ ప్రాంతంలో 1000 చదరపు అడుగులు కలిగి ఉన్నవారికి పథకం అందటం లేదు. ఇక, ఇప్పుడు కొత్త నిబంధనలను అధికారికంగా ఖరారు చేయాల్సి ఉంది. విద్యుత్ వినియో గం, కారు ఉండటం వంటి నిబంధనలను గతంలో వ్యతిరేకించిన కూటమి నేతలు ఇప్పుడు మినహాయింపు ఇస్తారా.. లేక, కొనసాగిస్తారా అనేది స్పష్టత రావాల్సి ఉంది.

# Nitin Gadkari Condemns Caste-Based Politics: 'Jo Karega Jaat Ki Baat, Usko...'




Union Minister Nitin Gadkari has strongly criticised caste-based politics, asserting that a person's greatness is defined by their qualities rather than their caste, religion, or gender.Gadkari emphasised that he would not compromise on this principle, even if it affected his electoral prospects. Recalling an earlier speech, he said, "Jo karega jaat ki baat, usko kas ke marunga laat," which translates to, "I will kick hard anyone who talks about caste."A former BJP president and three-time MP from Nagpur, Gadkari currently serves as the Union Minister for Road Transport and Highways. His ministry's efforts in expanding road infrastructure to the country's remotest regions have been widely praised.Speaking at the convocation ceremony of the Central India Group of Institutions in Nagpur, he stated, "When Dr Abdul Kalam became a nuclear scientist, he achieved so much that his name became known across the world. I believe that a person does not become great by caste, sect, religion, language, or sex, but by qualities. That is why we will not discriminate against anyone based on caste, sect, religion, language, or sex."Gadkari added that while he is involved in politics and meets caste-based leaders, he remains firm in his views. "But I am clear. I will live on my terms, whether or not I get votes. I once told a gathering of 50,000 people, 'Jo karega jaat ki baat, usko kas ke marunga laat,'" he reiterated.He acknowledged that his stance could lead to political setbacks but remained unfazed. "My friends told me I may face setbacks due to this stand. But I am not concerned about it. Does anyone die if he loses an election? I will stick to my principles and practise them in my life."Gadkari also stressed the importance of education. "Education does not just benefit you and your family. It develops society and the nation. Knowledge is power, and imbibing this power is your mission."He mentioned that, despite popular belief, he is not an engineer, though he holds multiple academic distinctions."I have 12 D.Litt degrees, but I don't use the 'Dr' title. My story was... Emergency began in 1975 when I was in Class 11. I started working against the Emergency, my studies were affected, and I did not qualify for engineering. So a person who could not qualify for engineering, how can he be a doctorate? So I don't use the title."Gadkari elaborated that he studied commerce and business management, holds records in civil engineering, and has degrees in agricultural science. He advised the graduating students, "So, understand the relationship between degree and success. Knowledge with entrepreneurship is very important. My advice to you is, don't be a job seeker, be a job creator."

# BJP Slams Revanth Reddy, Compares Him to Indira Gandhi Over 'Fake Journalists' Remark



The Bharatiya Janata Party (BJP) has strongly criticized Telangana Chief Minister Revanth Reddy over his alleged remarks threatening to strip and parade those "posing as journalists" if they posted offensive content online. The controversy erupted after a report by The Times of India claimed that Reddy had expressed anger over derogatory posts targeting him and his family.According to the report, Reddy accused the opposition Bharat Rashtra Samithi (BRS) of orchestrating these online attacks and warned that those responsible would be humiliated. "They have no right to comment on the women in my family," he reportedly said.BJP national spokesperson Shehzad Poonawalla took to social media to condemn Reddy's comments, drawing a parallel between the Congress and the Emergency imposed by former Prime Minister Indira Gandhi. In a video statement posted on X, Poonawalla said, "Congress = DNA of Emergency. Like Indira, now Revanth. Crush free speech & any voice of dissent."Poonawalla further accused the Congress of having a history of curbing press freedom. He recalled instances such as Indira Gandhi's censorship during the Emergency, Jawaharlal Nehru's First Amendment restricting free speech, and Rajiv Gandhi's attempts to introduce media control bills.The criticism comes at a time when a female journalist in Telangana was recently arrested for highlighting farmers' struggles. Poonawalla referred to the incident, stating, "When she became the voice of the farmers, the Congress party attacked her."He also condemned Reddy's alleged threats to social media users and independent journalists, questioning the Congress' commitment to democracy and press freedom. "Is this the language of a chief minister? Rahul Gandhi talks about democracy and press freedom. Is this his definition of free speech?"Reddy, meanwhile, has claimed that the BRS orchestrated the attacks against him by hiring "paid artists" to create controversial videos. He also issued a warning to former CM and BRS leader K Chandrasekhar Rao, saying, "If you cross the line, the consequences will be dire. I am being tolerant and stopping the youth, or else they would hit the roads, strip you all before beating you black and blue."The controversy has sparked a heated debate on political rhetoric and press freedom in Telangana, with both parties trading accusations in what appears to be an escalating political battle.

# PM Modi Slams Pakistan On Lex Fridman Podcast, Says Every Noble Attempt For Peace Met With Hostility, Betrayal



Prime Minister Narendra Modi has said that every attempt to foster peace with Pakistan was met with hostility and betrayal and hoped that wisdom would prevail on the leadership in Islamabad to improve bilateral ties.In a podcast with Lex Fridman released on Sunday, Modi recalled that he had specially invited his Pakistan counterpart Nawaz Sharif for his swearing-in ceremony in 2014 with the hope that the two countries could turn a new leaf."Yet, every noble attempt at fostering peace was met with hostility and betrayal. We sincerely hope that wisdom prevails upon them and they choose the path of peace," the prime minister said in his over three-hour interaction.Modi said he believed that even the people of Pakistan long for peace because they also must be tired of living in strife, unrest and relentless terror where even innocent children are killed and countless lives are destroyed.The prime minister said his first attempt at improving bilateral relations was a gesture of goodwill."It was a diplomatic gesture unlike any in decades. The very people who once questioned my approach to foreign policy were taken aback when they learned I had invited all SAARC heads of state and our then President Pranab Mukherjee beautifully captured that historic gesture ..in his memoir," Modi said."This was a testament to how clear and confident India's foreign policy had become. This sent a clear message to the world about India's commitment to peace and harmony, but we didn't get the desired outcome," he

# Sunita Williams Set to Return to Earth After Unexpected 9-Month Stay in Space



NASA has confirmed that astronaut Sunita Williams, who has been stranded on the International Space Station (ISS) for over nine months, will finally return to Earth on Tuesday, March 19.Willia ms and fellow astronaut Butch Wilmore were originally meant to stay for only a few days as part of the maiden crewed test flight of Boeing's Starliner spacecraft in June 2023. However, propulsion issues left the spacecraft unfit for their return, forcing them to remain on the ISS far longer than planned.Now, Williams and Wilmore will be brought back aboard a SpaceX Crew Dragon capsule, along with NASA astronaut Nick Hague and Russian cosmonaut Aleksandr Gorbunov. Their splashdown off the Florida coast is scheduled for 5:57 PM ET (2157 GMT) on March 19.NASA moved up the return from Wednesday to Tuesday to allow the ISS crew to complete their handover duties while avoiding worsening weather conditions later in the week. The hatch closure process will begin Monday evening, with the entire journey broadcast live by NASA.Williams' extended stay has drawn significant attention, as astronauts typically spend about six months aboard the ISS. While her nine-month mission is much shorter than the record-breaking 371-day stay of astronaut Frank Rubio, it was an unplanned and challenging experience. She and Wilmore even had to receive additional clothing and personal care items, as they had not packed for such an extended trip.After months of uncertainty, Williams is finally set to return home, bringing an end to a mission that lasted far longer than expected.

# Vadodara Car Crash: CCTV Shows Accused Holding Bottle Minutes Before Impact



Three days after a devastating car accident in Vadodara resulted in the death of a woman and left four others seriously hurt, newly released CCTV footage reveals details leading up to the crash. The suspect, 20-year-old law student Rakshit Chaurasia, was seen with his friend Pranshu at a mutual friend's home shortly before the incident.The footage, as reported by India Today, captures Rakshit and Pranshu arriving on a scooter and chatting before entering the house. Rakshit is seen drinking from a bottle, although the contents are not identified.Another video shows the black sedan connected to the accident driving by and parking nearby just before Pranshu enters the home. Reports suggest the pair spent approximately 45 minutes at the location before departing in the vehicle, with Rakshit behind the wheel and Pranshu in the passenger seat.The fatal accident took place on Friday when Rakshit, allegedly speeding, crashed into several two-wheelers in Vadodara, instantly killing a woman and injuring four others.A clip from the scene shows Rakshit appearing intoxicated as he exits the car and yells, "Another round, another round!" Enraged locals apprehended him and turned him over to the police. Both Rakshit and Pranshu were arrested shortly after the incident.In spite of the footage and various allegations, Rakshit denies being under the influence of alcohol. He asserts that a pothole caused him to lose control of the vehicle after the airbags deployed."We were ahead of the scooter, turning right when we hit a pothole. The car grazed the two-wheeler, and the airbag suddenly deployed, obstructing my view. That's when I lost control," Rakshit explained to ANI.He maintains that he was driving at only 50 km/h and had not been drinking, mentioning that he had only attended a Holika Dahan celebration prior to the crash.Expressing his sorrow, Rakshit acknowledged his responsibility and expressed a desire to meet the victims' families. "I did not party, I was not drunk. Today I learned of a woman's death and injuries to others. I wish to meet their families. It's my fault, and I will accept whatever consequences arise," he stated.

# Virat Kohli Slams BCCI Rule: What's Happening?



It is known that team India is one of the most successful national teams in global cricket with multiple accreditations to its name. The most recent ICC tournament win came in the form of champions trophy 2025, which was one comprehensively by India. However, the discussion now is about the controversial rule that has been imposed by the BCCI, which has a lot to do with the players and coaching staff.The Board of Control for Cricket in India (BCCI) has a "No Family Rule" for Indian cricketers, particularly during major tournaments like the ICC Cricket World Cup and other important series. This rule restricts players from having their family members, including spouses and children, travel with them during a specific period of the tourna ment.When asked to comment on this topic, India's legendary batsmen and one of the greatest ever players in the history of the sport, Virat Kohli had a pretty vocal reaction.Kohli commented that it is an absolute unnecessary to restrict families from travelling with the players in major tournaments. He stated that spending time with family after such intense games and being a part of such high-profile tournaments is a calming effect on players, which will ultimately help them with their focus and dedication.Kohli stated that there is absolutely no return in a positive manner for this regulation, which keeps the players away from their families during major ICC tournaments and elongated bilateral series'.With India's legendary player, Kohli himself slamming this rule, it has to be seen if the BCCI would take certain measures to uplift the same in the near future.

# What is Chiranjeevi's reaction to Pawan Kalyan's speech?




It is already known that the deputy chief minister of Andhra Pradesh, Pawan Kalyan held a grand JSP meeting in his assembly constituency of Pithapuram yesterday. This was when he delivered an astounding speech which addressing his party cadres and supporters.Kalyan touchdown several topics, including the historic comeback of Janasena, and also the kind of hardships that he had sustained. He even said that he has become physically so weak that he is not even able to pick up his son. He further clarified that he is here to stay, and Jaina will be a formidable force in Andhra Pradesh.It appears that this strong speech from Kalyan has impressed his brother Chiranjeevi as well. Chiranjeevi took to social media to share his reaction on this speech, and he looked extremely impressed with Kalyan.My dear brother @PawanKalyan, I was mesmerized by your speech at the Jana Sena Jayakethanam Sabha. Just like the massive ocean of people who attended, my heart overflowed with emotion. The belief that a true leader has arrived to fulfill the aspirations of the people has grown even stronger.I wholeheartedly bless you for a victorious and uninterrupted journey in your mission for public welfare. May your movement continue with the same spirit and dedication. My heartfelt best wishes to all the Jana Sainiks who are working tirelessly for this cause, Chiranjeevi tweeted yesterday.It appeared that Chiranjeevi closely followed the entire event at his house, and he was impressed with the way Pavan Kalyan addressed his supporters.

# Kalyan Triggers Tamil Folk: Prakash Raj Responds




Speaking at the Janasena formation day event last night, Pawan Kalyan was at his first best. In the process, he even triggered a section of Tamil folk by speaking against their choices."Ido not understand why some criticize Sanskrit. Why do Tamil Nadu politicians oppose Hindi while allowing their movies to be dubbed in Hindi for financial gain? They want money from Bollywood but refuse to accept Hindi what kind of logic is that?" Kalyan said.Kalyan was speaking against the resolution from Tamil Nadu government, where they said they would not instruct their educational institutions to teach Hindi mandatorily.This triggered a series of hard and equally vigourous reactions from Tamil folk and even actor Prakash Raj took offence to the same. He gave a direct reply to Kalyan on this matter."We are just saying that we are not going to encourage or learn another language. How can that be disrespecting another language? We are just here to safeguard and practice our home language and home practises. That's it. Someone please convey this in a comprehensible manner to Pawan Kalyan" Prakash Raj said.At a time when the Tamil folk are at crossroads with the NDA government at the centre and opposing the imposition of Hindi language, this triggering statement from Kalyan has become a topic of discussion.

# Telangana police book case on Harsha Sai



It is already known that the Telangana police department and judiciary has been going extremely hard against social media influencers who have been actively promoting betting apps. A case was already filed against a YouTuber named Bayya Sunny Yadav.It appears that the government is still continuing to go hard against such activities on social media, and in this context, something unexpected has happened now.IPS officer, Sajana has announced that another popular YouTuber named Harsha Sai has also been booked for promoting betting apps.I'm not just up against selective individuals we, as a society, are battling an entire ecosystem of social media influencers who thrive on promoting betting apps. Whether they have millions of followers or just a few thousand, anyone endorsing these destructive platforms is not just misleading people but actively ruining lives.The real danger goes beyond financial loss it is the gradual erosion of our nation's future. While Indian talent is leading global corporations, many young lives are being trapped and derailed by their own countrymen. These apps are not just a personal risk; they are a societal and economic menace, exploiting vulnerabilities and tearing families apart, the IPS officer tweeted. Allegedly, Harsha Sai had been sharing material related to betting apps promotion and that's why a case has been filed against him.

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNLISAM










## బీసీసీఐపై కోహ్లీ తిరుగుబాటు..అతన్ని టార్గెట్ చేసుకుంటూ విమర్శలు..?



భారత క్రికెట్ బోర్డుపై స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ విమర్శలు గుప్పించాడు. బీసీసీఐ తీసుకున్న నిర్ణయాన్ని కోహ్లీ తీవ్రంగా వ్యతిరేకించాడు. ఆటగాళ్లు పర్యటనలో ఉన్నప్పుడు వెంట కుటుంబాలను తీసుకెళ్లకూడదని నిర్ణయాన్ని బీసీసీఐ తెర మీదకు తెచ్చింది .బీసీసీఐ తీసుకున్న నిర్ణయంపై కోహ్లీ అసంతృప్తి వ్యక్తం చేశాడు. మ్యాచ్‌లు ఆడే సమయంలో తీవ్రమైన ఒత్తిడి ఉంటుందని , అలాంటి సమయంలో ఆటగాళ్లకు కుటుంబం మద్దతుగా ఉండటం ఎంత కీలకమో కోహ్లీ వివరించాడు.టూర్‌ల సమయంలో కుటుంబ సభ్యులు ఉండటం వల్ల ఆటగాళ్ల మానసిక స్థితి మెరుగుపడుతుందని కోహ్లీ అభిప్రాయపడ్డాడు. మ్యాచ్‌లు గెలిపించాల్సిన బాధ్యత ఆటగాళ్లపై ఉన్నప్పుడు మానసిక స్థిరత్వం ఎంతో అవసరం. అలాంటప్పుడు కుటుంబంతో గడిపే సమయం వారిని మానసికంగా ధృఢంగా మారుస్తోందని కోహ్లీ చెప్పుకొచ్చాడు. ఆటగాళ్లు ఒంటరిగా ఉండకుండా, వారి కుటుంబ సభ్యుల సహాయంతో గడపడం ద్వారా ఒత్తిడిని ఎదుర్కొంటారని కోహ్లీ వెల్లడించాడు.టూర్‌ల సమయంలో కుటుంబ సభ్యుల హాజరుకు పరిమితులు పెట్టడాన్ని కోహ్లీ తప్పుపడుతున్నాడు. ఆస్ట్రేలియాతో టెస్ట్ సిరీస్‌లో 1-3 తేడాతో ఓటమి తర్వాత బీసీసీఐ కొత్త నిబంధనను తెర మీదకు తెచ్చింది. ఈ నిబంధనల ప్రకారం, 45 రోజులకంటే ఎక్కువ కాలం సాగే టూర్లకు మాత్రమే కుటుంబ సభ్యులకు అనుమతి ఇచ్చింది. అది కూడా రెండు వారాలకు మాత్రమే పరిమితం చేస్తూ నిబంధన పెట్టింది. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూనే కోహ్లీ కీలక వ్యాఖ్యలు చేశాడు.

## కోహ్లీ, రోహిత్‌ను కాదు.. ఆ ఇద్దరినీ ఎదుర్కోవడం కష్టం! - చాహల్



గత కొన్ని రోజులుగా వార్తల్లో తెగ చర్చనీయాంశమవుతోన్న టీమిం డియా సీనియర్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ మరోసారి వార్తల్లో నిలిచాడు. లీసెంట్ గా ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ లో కొత్త గర్ల్ ఫ్రెండ్‌తో (రూమర్) కలిసి మైదానంలో సందడి చేసిన అతడు.. తాజాగా ఐపీఎల్ 2025 సీజన్ కోసం ప్రాక్టీస్ ప్రారంభించాడు. ఈ క్రమంలోనే తాజాగా.. తనకు సవాల్ విసిరే బ్యాటర్లు ఎవరో పేర్లు తెలిపాడు. వారిలో కోహ్లీ, రోహిత్ లేకపోవడం గమనార్హం.చాహల్.. ఈసారి పంజాబ్ కింగ్స్ తరఫున ఐపీఎల్ 2025 బరిలోకి దిగబోతున్నాడు. రూ.18 కోట్లు పెట్టి మరీ అతడని పంజాబ్ కింగ్స్ సొంతం చేసుకుంది. ఈ జట్టుకు శ్రేయస్ అయ్యర్ కెప్టెన్ గా వ్యవహరించనున్నాడు. అయితే తాజాగా ఓ చిట్ చాట్‌లో పాల్గొన్న చాహల్.. సన్ రైజర్స్ హైదరాబాద్ హెన్రిచ్ క్లాసెన్, లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ నికోలస్ పూరన్ బలమైన బ్యాటర్లు అని చెప్పాడు. వారు భారీ సిక్స్ లు బాదుతారని పేర్కొన్నాడు."నాకు టఫెస్ట్ బ్యాటర్లు ఇద్దరు. ఒకరు హెన్రిచ్ క్లెసెన్. ఇంకొకడు నికోలస్ పూరన్. వాళ్లకు చాలా శక్తి ఉంది. బంతులను బలంగా బాదుతారు. ఎడ్జెస్ లోనూ సిక్స్ లు బాదుతారు. వాళ్లకు బౌలింగ్ వేయడం సవాల్ గా ఉంటుంది. అలానే వాళ్లపై నేను కూడా సిక్స్ లు బాదాను. బానే రాణించాను. అయితే నేను బౌలింగ్ చేసేటప్పుడు ప్రత్యర్థి ఫేమ్ చూడను. స్టార్ బ్యాటర్లా లేదా చిన్న బ్యాటర్లా అనేది చూడను. ఎందుకంటే వాళ్ల ఫేమ్ చూస్తే మనపై ఒత్తిడి పెరుగుతుంది. నా దగ్గర బంతి ఉంది, వాళ్ల దగ్గర బ్యాట్ ఉంది అంతే. నేను యుద్ధంలో గెలవాలి అంతే. నేను 6.5 అడుగుల ఎత్తు ఉండకపోవచ్చు. వెడల్పైన ఛాతీ లేకపోవచ్చు. నా మెదడే నా బలం. నేను దానిపైనే మాత్రం ఫోకస్ చేస్తాను." అని చెప్పుకొచ్చాడు. అలానే ఈ ఐపీఎల్ కొత్త సీజన్‌లో కొత్త అవతారం ఎత్తేందుకు తాను సిద్ధమంటూ చాహల్ ఇటీవలే ఓ వీడియోలో చెప్పాడు. అవకాశం ఇస్తే ఓపెనర్ గా రాణిస్తానని అన్నాడు. పంజాబ్ కింగ్స్ ఈ సీజన్ లో తన తొలి మ్యాచ్ ను మార్చి 25న అహ్మదాబాద్ స్టేడియం వేదికగా గుజరాత్ టైటాన్స్ తో తలపడనుంది.

## మిడ్ రేంజ్ హీరోల పాట్లు.. హిట్టు దక్కేదెప్పుడో?



టాలీవుడ్‌లో చిన్న కథల సినిమాలు హిట్ అవుతున్నాయి, భారీ బడ్జెట్ చిత్రాలు కూడా సక్సెస్ సాధిస్తున్నాయి. కానీ మిడ్ రేంజ్ హీరోలు మాత్రం ఈ రెండు మధ్య చిక్కుకుని సతమతమవుతున్నారు. విజయ్ దేవరకొండ, గోపీచంద్, నితిన్, వరుణ్ తేజ్, అక్కినేని అఖిల్.. వీరందరూ హిట్ కోసం ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్నారు. వీరి సినిమాలు ఫ్లాప్ అవడంతో మార్కెట్ కూడా తగ్గుతోంది.విజయ్ దేవరకొండ: అర్జున్ రెడ్డి, గీత గోవిందం.. లాంటి హిట్స్‌తో దూసుకెళ్లిన విజయ్, ఆ తర్వాత డియర్ కామ్రేడ్, లైగర్, ఫ్యామిలీ స్టార్ లాంటి ఫ్లాప్‌లతో ఇబ్బంది పడ్డాడు. ఖుషి కాస్త ట్రాక్ లోకి తెచ్చినప్పటికి 'ఫ్యామిలీ స్టార్' (2024) బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అయ్యింది. ఇప్పుడు అతని నెక్ట్స్ మూవీ 'కింగ్‌డమ్' (మే 30, 2025) స్పై థ్రిల్లర్‌గా రాబోతోంది. దీనిపై భారీ ఆశలు పెట్టుకున్నాడు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ ఈ సినిమా పాన్ ఇండియా మార్కెట్ లో నిలబెడుతుందని అతను ఆశిస్తున్నాడు.

**గోపీచంద్:** లక్ష్యం, శౌర్యం, లౌక్యం లాంటి హిట్స్‌తో ఒకప్పుడు మంచి గుర్తింపు తెచ్చుకున్న గోపీచంద్ ఇటీవల 'రామబాణం' 'భీమా' సినిమాలతో నిరాశపరిచాడు. ఈ రెండు చిత్రాలు బాక్సాఫీస్ వద్ద విఫలమయ్యాయి. అయితే లీసెంట్ గా 'విశ్వం' సినిమా కమర్షియల్ గా కొంత ఊరట కలిగించింది. ఇప్పుడు తన 33వ చిత్రం 'గోపీచంద్ 33'తో బిజీగా ఉన్నాడు. సంకల్ప్ రెడ్డి దర్శకత్వంలో ఈ హిస్టారికల్ డ్రామా ఇటీవల ప్రారంభమైంది.

**నితిన్:** 'భీష్మ' (2020) తర్వాత నితిన్ సినిమాలు 'మాచర్ల నియోజకవర్గం, ఎక్స్‌ట్రార్డినరీ మ్యాన్, రంగ్ దే.. వరుసగా ఫ్లాప్ అయ్యాయి. ఇప్పుడు 'రాబిన్‌హుడ్' (2025)తో రాబోతున్నాడు. ఈ సినిమా అతని కెరీర్‌ని మళ్లీ ట్రాక్‌లో పెట్టాల్సి ఉంది. భీష్మ దర్శకుడు వెంకీ కుడుముల ఈ సినిమాను డైరెక్ట్ చేస్తున్నాడు కాబట్టి మంచి అంచనాలు ఉన్నాయి.

**వరుణ్ తేజ్:** గని, ఆపరేషన్ వాలెంటైన్, మట్కా లాంటి ఫ్లాప్‌లతో వరుణ్ తేజ్ సంకటంలో ఉన్నాడు. 'మట్కా' భారీ బడ్జెట్‌తో తీసినా విఫలమైంది. అతని తదుపరి కథల విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్నాడు. ప్రస్తుతం మెర్లపాక గాంధీ దర్శకత్వంలో ఒక హారర్ కామెడీ సినిమా చేస్తున్నాడు. అలాగే మరో రెండు కథలపై చర్చలు జరుపుతున్నారు.అక్కినేని అఖిల్: అఖిల్ ఇప్పటివరకూ బాక్సాఫీస్ వద్ద సాలిడ్ హిట్ ఒక్కటి కూడా చూడలేదు. 'ఏజెంట్' (2023) డిజాస్టర్ అయ్యింది. ఇప్పుడు అతని ఫోకస్ కొత్త సినిమాలపై ఉంది, కానీ ఇంకా క్లారిటీ లేదు. వినరో భాగ్యము విష్ణు కథ మురళి కిషోర్ తో ఒక మాస్ సినిమాను లైన్ లో పెట్టాడు. అలాగే మరికొందరు దర్శకులు కూడా లైన్ లో ఉన్నారు. మరి అఖిల్ బిగ్ హిట్ ఎప్పుడు అందుకుంటాడో చూడాలి.

## 'హిట్ 3'.. నాని గట్టిగానే ప్లాన్ చేస్తున్నాడు!



నాని హీరోగా నటించనున్న 'హిట్ 3' సినిమా గురించి రోజుకో కొత్త అప్డేట్ బయటికి వస్తోంది. మొదటి రెండు భాగాల్లో వరుసగా విశ్వక్ సేన్, అడివి శేష్‌లు లీడ్ రోల్స్ చేసిన ఈ క్రైమ్ థ్రిల్లర్ ఫ్రాంచైజీలో.. ఇప్పుడు నాని మెయిన్ లీడ్‌గా వస్తుండటం సినిమాపై అంచనాలను పెంచేసింది. ఇదే సర్‌ప్రైజ్‌కు తోడు.. ఈ సినిమాలో మరో ఆసక్తికరమైన నటుడిని తీసుకొచ్చినట్టు సమాచారం. సినిమా కేవలం తెలుగు ప్రేక్షకులకు మాత్రమే కాకుండా.. పాన్ ఇండియా రేంజ్‌లో ఆకట్టుకునేలా ఉండబోతోందట.దర్శకుడు శైలేష్ కొలను ఈసారి కథను మరింత విస్తృతంగా అందరికి కనెక్ట్ అయ్యేలా డిజైన్ చేశారని సమాచారం. కాశ్మీర్ నుంచి బీహార్ వరకు విస్తరించిన కథాంశంతో, ఇండియా మొత్తం తిరిగే ప్లాన్‌లో ఉన్నట్లు టాక్. ఇందులో హిందీలోనే మాట్లాడే ఒక క్యారెక్టర్ కాస్త హైలెట్ అవుతుందట. ఇక అందుకు అవసరమయ్యే క్యారెక్టర్‌కు ఒక ప్రముఖ నటుడిని తీసుకున్నారట. అతను మరెవరో కాదు, 'సూపర్ బాయ్స్ ఆఫ్ మలేగావ్' ఫేమ్ సాకిబ్ అయూబ్ అని తెలుస్తోంది.నానికి ఏ క్యారెక్టర్ కోసం ఏం కావాలో స్పష్టంగా తెలుసు. అందుకే తన వాయిస్, యాక్టింగ్ పరంగా బాగా కనెక్ట్ అయ్యేలా చేసినట్టు చెబుతున్నారు. సినిమా ప్రీ ప్రొడక్షన్ సమయంలోనే సాకిబ్‌ను ఈ పాత్రకు తీసుకోవాలని నాని డిసైడ్ అయ్యాడట. మొదటిసారి నానితో కలిసి పనిచేసే అవకాశం రావడంతో, సాకిబ్ ఆశ్చర్యపోయాడట. కానీ షూటింగ్ మొదలైన తర్వాత ఆయన నాని వర్కింగ్ స్టైల్, పర్ఫెక్షన్ చూసి నానికి అంతం రిస్పెక్ట్ ఎందుకు ఇస్తారో అర్థమైందని అంటున్నాడు. సినిమా పాన్ ఇండియా లెవల్లో నిర్మించబోతుండటంతో.. ఇందులోని పాత్రలకు మరింత ప్రాముఖ్యత పెరిగిందట.'హిట్ 3'లో నాని చేసే పాత్రలో భారీ యాక్షన్ ఎలిమెంట్స్ ఉంటాయని టాక్. ఇదివరకు వచ్చిన రెండు పార్ట్‌లోనూ డిటెక్టివ్ థ్రిల్లర్ టోన్ ఎక్కువగా ఉండగా.. ఈసారి మాత్రం స్టోరీ మలుపులు మరింత థ్రిల్లింగ్‌గా ఉండబోతున్నాయి. పైగా గత సినిమాల కంటే స్క్రీన్‌ప్లేలో ఇన్వెస్టిగేషన్‌ను మళ్లీ కొత్తగా ట్రై చేసినట్టు తెలుస్తోంది. హిందీ బాషా నేపథ్యంతో కూడిన క్యారెక్టర్ కావడం వల్ల సాకిబ్ ఈ సినిమా కోసం స్పెషల్‌గా వాయిస్ ట్రైనింగ్ కూడా తీసుకున్నాడట.ఇక నాని 'హిట్ 3'కి మాత్రమే కాదు, ఈ ఫ్రాంచైజీకి నిర్మాతగా ఉండడం అతనికి స్పెషల్ క్రెడిట్ తెచ్చిపెట్టింది. గతంలో వచ్చిన రెండు భాగాలూ నాని బ్యానర్‌లోనే వచ్చాయి. కానీ ఈసారి మూడో పార్ట్‌లోనే మెయిన్ లీడ్‌గా నటిస్తూ మరో ప్రయోగం చేస్తున్నాడు. ఇది కచ్చితంగా సినిమాకు మరింత బలం ఇవ్వబోతుంది. థ్రిల్లర్ జానర్‌కు టాలీవుడ్‌లో మంచి క్రేజ్ ఉంటుందన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యాన్ని నాని ఎలాగైనా మరింత ప్రామాణికంగా ఉపయోగించుకోవాలని ప్లాన్ చేస్తున్నాడు.ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా 2025లో విడుదల కానుంది. అందులోనూ హిట్ ఫ్రాంచైజీ గత రెండు సినిమాలకు బాగా పేరు రావడం, టెక్నికల్ వాల్యూస్ పరంగా చాలా హై స్టాండర్డ్‌లో ఉండటంతో 'హిట్ 3'పై భారీ అంచనాలు ఉన్నాయి. మరి, నాని ప్రధాన పాత్రలో వచ్చిన ఈ క్రైమ్ థ్రిల్లర్ ప్రేక్షకులను ఏ మేరకు ఆకట్టుకుంటుందో చూడాలి.

## టాలీవుడ్‌లో శ్రీలీల చుట్టరికం!

టాలీవుడ్ ఇండస్ట్రీలో హీరోయిన్లు అంటే? ఎక్కువగా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారే ఉంటారు. అడపా దడపా మాత్రం తెలుగు హీరోయిన్లు అప్పుడప్పుడు కనిపిస్తుంటారు. ఇలాంటి వారికి ఇండస్ట్రీలో కూడా ఎలాంటి చుట్టరికాలు కూడా ఉండవు. అయితే తెలుగు హీరోయిన్ శ్రీలీల కు మాత్రం మంచి చుట్టరికాలే ఉన్నట్లు కనిపిస్తుంది. నటుడు రానా, దర్శకుడు అనీల్ రావిపూడికి శ్రీలీల దూరపు బంధువులా కనిపిస్తుంది.ఆ మధ్య ఓ ఇంటర్వ్యూలో రానా తాను తన ఫ్యామిలీలో ఏ ఫంక్షన్ కు వెళ్లిన అక్కడ శ్రీలీల కనిపిస్తుందన్నాడు. తాను వెళ్లి అడిగితే వాళ్లు మా చుట్టాలనేని శ్రీలీల చెబుతుందట. అంటే రానాకి-శ్రీలీలకు దూరపు బంధుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే అనీల్ రావిపూడికి కూడా శ్రీలీలకు బంధుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. వాళ్లు ఇద్దరు ఎక్కడికక్కడ ఫ్యామిలీ ఈవెంట్లలో తారస పడుతున్నారట.ఇదంతా బాగానే ఉంది. మరి వాళ్లతో కలిసి పనిచేసే అవకాశం శ్రీలీలకు ఎప్పుడు వస్తుందో చూడాలి. రానా ఇప్పటికే కొత్త సినిమా ప్రయత్నాల్లో ఉన్నాడు. కొంత కాలంగా ఆయన కూడా నిర్మాతగా బిజీగా కనిపి స్తున్నాడు. నటుడిగా కంటే? నిర్మాణంలో దూకుడు చూపిస్తున్నాడు. కానీ ఈ ఏడాది మాత్రం వెండి తెరపై మెరవాలని చూస్తున్నాడు. రానిని తెరపై చూసి అభిమానులకు చాలా రోజులైంది.వాళ్ల కోరిక మేరకు ఈ ఏడాది మాత్రం కొత్త సినిమాతో రావాలని చూస్తున్నాడు. మరి అందులో చుట్టాల మ్మాయికి ఛాన్స్ ఇస్తే సరి. అటు అనీల్ రావిపూడి డైరెక్టర్ గా బిజీ. స్టార్లతోనే సినిమాలు చేస్తున్నాడు. ఇప్పటికే ఆయన తో కలిసి శ్రీలీల 'భగవంత్ కేసరి'లో నటించిన సంగతి తెలిసిందే. ఇప్పటికిప్పుడు అనుకుంటే చిరంజీవి సినిమాలోనైనా మరో అవకాశం ఇవ్వగలడు. మరి అనీల్ ఏమంటాడో.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM